అల్లాదుర్గ్-మెటల్‌కుంట రోడ్డును జాతీయ రహదారిగా మార్చాలి



నవతెలంగాణ-జోగిపేట

నియోజకవర్గంలోని అల్లాదుర్గం-మెటల్‌కుంట రోడ్డును జాతీయ రహదారిగా ప్రకటించి పునర్నిర్మించాలని జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గంగా జోగినాథ్ కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రినితిన్ గడ్కరీని కోరారు. సోమవారం మాజీ ఎంపీ బీబీ పాటిల్ సూచన మేరకు.. ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలను కలిపే ఈ రోడ్డు గుండా ప్రతినిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తాయని మంత్రికి వివరించారు. మహారాష్ట్ర రాజధాని ముంబై ని కూడా ఈ దారి కలుపుతుందన్నారు. ఇంతటి ప్రాధాన్యమున్న ఈ రోడ్డు ఇటీవల పూర్తిగా ధ్వంసమైందని కేంద్ర మంత్రితో పేర్కొన్నారు.. గంగా జోగినాథ్ చెప్పిన విషయాలను శ్రద్ధగా విన్న మంత్రి సానుకూలంగా స్పందించారు.

సంజీవయ్య కుటుంబానికి అండగా బీఆర్ఎస్



నవతెలంగాణ-పుల్కల్

దళిత నాయకుడు, జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పల్లె సంజీవయ్య కుటుంబాన్ని ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ మఠం బిక్షపతి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంజీవయ్య కుటుంబంపై దాడి చేయించిన సిని నిర్మాత మెడికొండ మురళీకృష్ణపై పోలీసులు పీడీ యాక్ట్ అమలు చేయాలన్నారు. అక్రమంగా రైతుల భూములను కబ్జా చేస్తూ.. అడ్డు వచ్చిన రైతులపై మురళీకృష్ణ దాడులు చేయిస్తున్నాడని.. ఆయనపై వెంటనే ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలన్నారు. దళితుడైన యువకున్ని కళ్లకు గంతలు కట్టి, చేతులు కట్టేసి కారంపోడి చల్లి కత్తితో పొడిచి చిత్రహింసలకు గురి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. కలెక్టర్, ఎస్పీని కలిసి నిందితులపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేస్తామన్నారు. అతి త్వరలో కేసీఆర్, హరీశ్‌రావు కేటీఆర్‌లను కలిసి జరిగిన విషయం వివరిస్తామన్నారు. అలాగే ప్రభుత్వం కూడా సంజీవయ్యకు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల నాయకులు నాగేష్‌గౌడ్, శ్రీనివాస్, బ్రహ్మానంద రెడ్డి, హర్షద్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో మూడు గేదెలు మృత్యువాత



నవతెలంగాణ-సదాశివపేట

తెగిపడిన విద్యుత్ వైర్లు తగలడంతో మూడు గేదెలు మృత్యువాత పడ్డాయి. ఈ ఘటన సదాశివపేట శివారులో సోమవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. మండల పరిధిలోని ఆత్మకూర్ గ్రామానికి చెందిన రైతు సురేష్ సదాశివపేటలో నివాసం ఉంటూ.. గేదెలు మేపుతూ జీవనం సాగిస్తున్నాడు. అయితే సదాశివపేట శివారులోని ఓ వెంచర్ వెనకాల గత రెండ్రోజులుగా గాలులకు విద్యుత్ వైర్లు తెగి పడ్డాయి. సురేష్‌కు చెందిన గేదెలు మేతకోసం అటువైపుకు వెళ్లగా.. ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి కరెంట్ షాక్‌తో మూడు గేదెలు మృత్యువాత పడ్డాయి. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే బర్రెలు మృతిచెందాయని బాధిత రైతు వాపోయాడు. మృతిచెందిన గేదెల విలువ రూ.5లక్షల వరకు ఉంటుందని స్థానికులు వివరించారు.

శంకర్ నాయక్‌కు బెస్ట్ ఆర్ఎంపి ఇన్ టీబీ మొబలైజేషన్ అవార్డు



నవతెలంగాణ- జోగిపేట

బెస్ట్ ఆర్ఎంపి ఇన్ టీబీ మొబలైజేషన్ అవార్డును జోగిపేటకు చెందిన ఆర్ఎంపీ డాక్టర్ శంకర్ నాయక్ అందుకున్నారు. సోమవారం సంగారెడ్డి డిఎంహెచ్వో కార్యాలయంలో జరిగిన వరల్డ్ టీబీ డే సందర్భంగా ఏర్పాటు చేసిన టీబీ ముక్త భారత్ సమావేశంలో జిల్లా వైద్యాధికారి గాయత్రీ దేవి, డీసీహెచ్ఎస్ సంగారెడ్డిలు అందజేశారు. టీబీ పేషెంట్‌ను లక్షణాల ఆధారంగా గుర్తించి, గవర్నమెంట్ ఆసుపత్రిలోని టీబీ విభాగానికి వాళ్లను పంపి చికిత్స చేయడానికి సహాయపడినందుకు ఆర్ఎంపీలను గుర్తించి అవార్డులను ఇస్తుంది. అవార్డు రావడం పట్ల శంకర్ నాయక్ తనపై మరింత బాధ్యత పెరిగిం దని, మెరుగైన వైద్య చికిత్సలు చేయడానికి కృషి చేస్తానన్నారు.

పూర్వ వీఆర్ఓల సంఘం ఆధ్వర్యంలో సంబురాలు



నవతెలంగాణ-జహీరాబాద్

నూతన రెవెన్యూ చట్టంలో భాగంగా పూర్వపు వీఆర్ఓలను జీవో నెం 41ద్వారా తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకోవడం తీవ్రసంతృప్తిని ఇచ్చిందని పూర్వ వీఆర్వోల సంఘం అధ్యక్ష కార్య దర్శులు సంజీవరావు రజనీకాంత్ అన్నారు. ఈ మేరకు సోమవారం సంబురాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ..తమను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకోవడం ఆనందంగా ఉన్నదన్నారు. గత ప్రభుత్వంలో రాత్రికి రాత్రే లాటరీ పద్ధతి ద్వారా తమ బతుకులు ఆగం చేశారన్నారు. ఈ ప్రజా ప్రభుత్వం అందరికీ న్యాయం జరిగేలా ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వపు వీఆర్వోలు మొయిన్ శ్రీనివాస్, అఫ్జల్, పెంటన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రపంచంలో డ్యాన్స్‌కు కూడా ఎంతో ప్రావీణ్యత



నవతెలంగాణ-జహీరాబాద్

పోటీ ప్రపంచంలో డ్యాన్స్ కూడా ఎంతో ప్రావీణ్యతను ఉన్నదని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వై.నరోత్తం అన్నారు. జహీరాబాద్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన డీఎస్‌డీ డ్యాన్స్ స్టూడియోను ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేడు గ్రామీణ స్థాయి నుండి ఎంతోమంది కళాకారులు వివిధ రంగాల్లో రాణిస్తున్నారన్నారు. ఈ డ్యాన్స్ అకాడమీ వారు కూడా ఎంతోమంది కళాకారుల్లో నైపుణ్యతను బయటకు తీసి వారందరికీ ఉత్తమ డాన్స్ మాస్టర్లుగాఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మోహన్, గోవింద్, మహేష్, మధు, విశాను, సంతోష్, పొల్లసింగ్, రూప్ సింగ్, గణేష్, రాజు, ప్రేమ్, జాగు, సంజీవ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డపోతారం మున్సిపల్‌లో సమస్యలు తీర్చండి



నవతెలంగాణ-జిన్నారం

గడ్డపోతారం మున్సిపాల్టీ పరిధిలోని నాలుగు (కిష్టయ్య పల్లి, గడ్డపోతారం అలీనగర్, చెట్లపోతారం) గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ జైత్రం నాయక్ కు సోమవారం ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేయడం లేదని, వీధిదీపాల సమస్య నెలకొందని, వేసవికాలంలో ప్రజలు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మున్సిపాల్టీ పరిధిలో అక్రమ నిర్మాణాలు చేపడితే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆయన్ను మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మద్దూరి కార్తీక్, కరుణాకర్ గౌడ్, రాములు, బాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ హయంలోనే మైనార్టీల సంక్షేమం

ఇఫ్తార్ విందులో పాల్గొన్న హరీష్ రావు



నవతెలంగాణ-గజ్వేల్

కేసీఆర్ హయంలోనే మైనార్టీల సంక్షేమం జరిగిందని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సోమవారం సాయంత్రం గజ్వేల్ మదీనా మజీద్‌లో బీఆర్ఎస్ చేసిన ఇఫ్తార్ విందులో ఆయన మాట్లాడుతూ మైనార్టీలు అంటే కేసీఆర్‌కు ఎంతో గౌరవమని ఆయన గుర్తు చేశారు. రంజాన్ పండుగ వచ్చిందంటే ముస్లిం మైనార్టీలకు నూతన దుస్తులు బియ్యం పంపిణీ చేసిన ఘనత ఉందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో మైనార్టీల సంక్షేమాన్ని మర్చిపోయినట్లు ఆయన తెలిపారు. రంజాన్ పండుగను ముస్లిం మైనార్టీలు ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు యాదవ రెడ్డి, దేశపతి శ్రీనివాస్, ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ ప్రతాపరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, నాయకులుశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల అరెస్టులను ఖండించండి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు



నవతెలంగాణ-సంగారెడ్డి

ఆశా వర్కర్ల అరెస్టులను ఖండించాలని, స్కీం వర్కర్లతో పెట్టుకుంటే పుట్ట గతులు ఉండవని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు అన్నారు. సోమవారం ఆశ వర్కర్లకు కనీస వేతనం చెల్లించాలని, ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని హైదరాబాద్ కమిషనర్ ఆఫీస్ వద్దకు శాంతియుతంగా వెళుతుంటే మహిళలని కూడా చూడకుండా అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో పెట్టడం, ఉదయమే ఇంటి దగ్గరికి వచ్చి అరెస్టు చేయడం సరైనది కాదన్నారు. ఈ అరెస్టులను సీఐటీయూ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యొక్క హెల్త్ డిపార్ట్మెంట్ సంబంధించిన అనేక రకాల పనులు ఆశ వర్కర్లు చేస్తూ ప్రభుత్వానికి పేరు తెస్తున్నా, వారికి కనీస వేతనం లేదన్నారు. ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి పీసీసీ అధ్యక్షుని హోదాలో అధికారంలోకి వస్తే వేతనాలు పెంచుతామని చెప్పారని, ఇచ్చిన మాట నేటికీ అమలు కాలేదన్నారు. ఇచ్చిన మాటను అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అమలు చేయాలని ఆశ వర్కర్స్ అడిగితే అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో పెట్టడం ప్రజా పాలననా అని ప్రశ్నించారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టులు నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని హామీలు అమలయ్యే వరకు కనీస వేతనం సాధించేవరకు పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

అంగన్‌వాడీ ఉద్యోగులా... బానిసలా?





- కుర్చీలు లేకుండా నేలపై రోజంతా సమావేశం
- మూత్రశాలలు లేని హాల్‌లో మీటింగ్
- ఉద్యోగులపై "తెలివి లేదా" అంటూ సూపర్వైజర్ దురుసు ప్రవర్తన

నవతెలంగాణ-రామాయంపేట

అంగన్వాడీ ఉద్యోగులు సమాజంలోని పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతల పోషణ, ఆరోగ్యం కోసం అహర్నిశలు కష్టపడే మహిళలు. చిన్నారులకు తొలి అక్షరాలు దిద్దించేది వారే. కానీ వారి పట్ల ఉన్నతాధికారులు వ్యవహరించే తీరు చూస్తే ఉద్యోగుల్లాగా కాకుండా, బానిసల్లా చూడటం జరుగుతోందా అనే ప్రశ్న తలెత్తుతోంది. సోమవారం మెదక్ జిల్లా రామాయంపేటలో సీడీపీఓ స్వరూప రాణి ఆధ్వర్యంలో స్థానిక రైతు వేదికలో ప్రాజెక్టు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సుమారుగా 250 మందికి పైగా అంగన్వాడీ మహిళా ఉద్యోగులు ఎదుర్కొన్న అవస్థలు, వారి దయనీయ దుస్థితికి అద్దం పడుతోంది. సీఐటీయూ నాయకులు బాలమణి, అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలపై సీడీపీఓకు మెమోరాండం ఇద్దామని వెళ్లగా, వార్త కవరేజీ కోసం వెళ్ళినప్పుడు అంగన్వాడీ ఉద్యోగుల అవస్థలు వెలుగులోకి వచ్చాయి.

కుర్చీలు లేకుండా నేలపై రోజంతా సమావేశం

250 మందికిపైగా పాల్గొన్న ఈ సమావేశంలో అంగన్వాడీ ఉద్యోగులను కుర్చీలు లేకుండా నేలపై కూర్చోబెట్టారు. రోజంతా జరిగిన ఈ సమావేశంలో వారు మోకాళ్ళ నొప్పులతో అవస్థలు పడ్డారు. మోకాళ్ళ నొప్పులు ఉన్నవారు కాళ్ళ చాపుకొని కూర్చోవడం సమావేశంలో కనిపించింది. "కనీసం కుర్చీలు అయినా వేయొచ్చు కదా?" అని సీడీపీఓను విలేకరులు ప్రశ్నించగా, "నేను ఎక్కడి నుంచి తెచ్చి వేయాలి? డబ్బులు ఎక్కడివి?" అంటూ ఎదురు ప్రశ్నించారు.

మూత్రశాలలు లేని హాల్‌లో మీటింగ్

సమావేశం జరిగిన హాల్‌లో మూత్రశాలలు కూడా లేవు. 250 మందికి పైగా మహిళలు గంటల తరబడి సమావేశం నిమిత్తం అక్కడ కూర్చోవాల్సి వచ్చింది. అంగన్వాడీలు ఉద్యోగులు కావచ్చేమో, కానీ అంతకు ముందు వారు మహిళలు కదా? కనీస సౌకర్యాలైనా ఏర్పాటు చేయాలన్న ఆలోచన ఎందుకు రాలేదో మరి..? మహిళల సమావేశ ప్రాంతంలో కనీసం మూత్రశాలల అవసరం ఉంటుందన్న విషయాన్ని పట్టించుకోలేదు. సమావేశ హాల్ శుభ్రంగా లేక దుర్వాసన వస్తున్నట్టు అంగన్వాడీ ఉద్యోగులు తెలిపారు.

సూపర్వైజర్ దురుసు వ్యవహారం

ఇక్కడి పరిస్థితిపై సీడీపీఓతో విలేకరులు మాట్లాడుతున్న సమయంలో విలేకరుల ముందే అక్కడున్న ఓ సూపర్వైజర్ అంగన్వాడీ ఉద్యోగులను ఉద్దేశించి.. "ఎందుకు మాట్లాడుతున్నారు.. తెలివి లేదా?" అంటూ, నోరు మూయండి అంటూ సైగలు చేస్తూ, దురుసుగా మాట్లాడారు. ప్రతినెలా బిల్లులు రాకపోయినా, వేతనాలు అందకపోయినా, అంగన్వాడీ ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారు. తమ హక్కుల కోసం గొంతు విప్పే పరిస్థితి కూడా లేకుండా అణిచివేస్తున్నారని అర్థమవుతుంది. దీనిపై అంగన్వాడీ ఉద్యోగి మాట్లాడుతూ.. నెలల తరబడి వేతనాలు రాకపోయినా, బిల్లులు రాకపోయినా.. రోజూ పిల్లల కోసం, గర్భిణీ స్త్రీలు, బాలింతల కోసం శ్రమిస్తున్నామని, కానీ ఉన్నతాధికారులు మమ్మల్ని ఇలా అవమానపరిచేలా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోకాళ్ళ నొప్పులతో బాధపడుతున్న వారు, కనీసం కూర్చోవడానికి కుర్చీలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, తమ సమస్యను ఎవరికీ చెప్పుకునే పరిస్థితి కూడా లేకుండా పోయిందని వాపోయారు.

సీఐటీయూ నాయకులు బాలమణి ఆగ్రహం



అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలపై సీడీపీఓకు మెమోరాండం ఇవ్వడానికి సమావేశ మందిరానికి వెళ్లిన, సీఐటీయూ నాయకులు బాలమణి ఈ పరిస్థితిని చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇంతమంది మహిళలతో సమావేశం ఏర్పాటు చేస్తే కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం దారుణం" అని ఆమె అన్నారు. కనీసం మూత్రశాలలు ఉండే ప్రాంతంలో అయినా సమావేశం ఏర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు.

డంపింగ్‌యార్డ్ వద్దంటూ ధర్నాచౌక్‌లో నిరసన





నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని ప్యారానగర్‌లో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్‌ను వెంటనే నిలిపివేయాలని హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద సోమవారం పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలోప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి,సిఐటియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్‌లు హాజరై మాట్లాడుతూ.. పర్యావరణానికి ముప్పు కలిగించే డంపింగ్ యార్డ్ నిర్మాణాలను వెంటనే నిలిపివేసి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డంపుయార్డు నిర్మాణానికి అటవీ శాఖ అనుమతులు ఏ విధంగా ఇచ్చారని ప్రశ్నించారు.జనావాసాలకు దూరంగా పర్యావరణానికి నష్టం కలగకుండా డంపింగ్ యార్డు నిర్మాణం చేయాలన్నారు. నల్లవల్లి ప్యారానగర్‌ను మరో జవహర్ నగర్ గా మారుస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్ రాములు, సంగారెడ్డి జిల్లా పోరాట వేదిక నాయకులు జి జయరాజ్, కే.రాజయ్య, ఏ మాణిక్యం, గుమ్మడిదల మండల జేఏసీ నాయకులు చిమ్ముల జైపాల్ రెడ్డి, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ సంగారెడ్డి జిల్లా ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు ఎం నర్సింలు, బి నాగేశ్వరరావు, అశోక్, కే రాజయ్య, నల్లవల్లి ప్యారానగర్ జెఏసి నాయకులు రామకృష్ణ అంజనేయులు సురేష్ ,రాజు, మల్లేశం గౌడ్, జేఏసీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, కుమార్ గౌడ,నల్లవల్లి ప్యారానగర్ గ్రామాల మహిళలు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొన్నారు.

రూ.10లక్షలతో సీసీరోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ గ్రామ ఎస్సీ కాలనీలో రూ.10 లక్షల వ్యయంతో సీసీరోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ నల్లవల్లి మల్లిక మాట్లాడుతూ.. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద రూ.20 లక్షలను రేజింతల్ గ్రామానికి ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. కాంగ్రెస్ సర్కార్‌లో గ్రామాలభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఇలాంటి పనులు చేపడుతూ దశలవారీగా గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు. సీసీరోడ్డు పనులు ప్రారంభించడం పట్ల ఎస్సీ కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ వర్క్ ఇన్‌స్పెక్టర్ రఘు, గ్రామ సెక్రెటరీ అరుణ జ్యోతి, కాంగ్రెస్ గ్రామ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ ఆర్, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మైముద్ అలీ, సిరాజుద్దీన్, విష్ణు, మానెన్న, మోషప్ప, సంగన్న, సామేల్, యువకులు తదితరులున్నారు.

కేసీఆర్‌ను బర్తరఫ్ చేయాలి

- సీఎం ఇంటికి, గవర్నర్ కార్యాలయానికి చేరిన నర్సారెడ్డి పోరు యాత్ర
- సీఎంతో పాటు గవర్నర్ కార్యాలయంలో వినతి





నవతెలంగాణ-గజ్వేల్

మాజీ సీఎం, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం నుంచి ప్రజాక్షేత్రంలోకి రావాలని డిమాండ్ చేస్తూ డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు తూముకుంట అంక్షారెడ్డిలు చేపట్టిన పాదయాత్ర సోమవారం సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి చేరుకుంది. దాదాపు వేలాది మంది కార్యకర్తలతో ఐదు రోజులపాటు పాదయాత్ర నిర్వహించిన నర్సారెడ్డి నేరుగా ముఖ్యమంత్రి ఇంటి వద్దకే పాదయాత్రతో వెళ్లారు. సీఎం రేవంత్ రెడ్డి బయటకు వచ్చి గజ్వేల్ నియోజకవర్గ కార్యకర్తలతో కరచాలం చేసి నియోజకవర్గంలో ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం నుంచి బయటకు రాకపోతే శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని నియోజకవర్గ కార్యకర్తలు సీఎంను ఏకకంఠంతో కోరారు. గజ్వేల్ నియోజకవర్గ కార్యకర్తలకు తాను అందుబాటులో ఉంటానని సమస్యలను పరిష్కరించుకుందామని భరోసా ఇచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ ఎమ్మెల్యేగా ఉండి గజ్వేల్‌కు గాని, అసెంబ్లీకిగాని రావడం లేదని, సమయం వచ్చినప్పుడు ప్రజలు కేసీఆర్‌ను నిలదీస్తారని సీఎం కార్యకర్తలతో అన్నట్టు తెలిసింది. ఈ సందర్భంగా పాదయాత్రకు నాయకత్వం వహించిన నర్సారెడ్డి, అంక్షారెడ్డిలను సీఎం అభినందించారు. భవిష్యత్తులో గజ్వేల్ నియోజకవర్గం మరింత అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్లు ఎలక్షన్ రెడ్డి, భూమిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మార్కెట్ డైరెక్టర్, పార్టీ నాయకులు నక్క రాములు గౌడ్, వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు, నియోజకవర్గం లోని మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

గవర్నర్ కార్యాలయంలో...

గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసీఆర్ జీత భత్యాలు పొందుతూ ప్రజలకు అందుబాటులోకి రాకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం రాజ్ భవన్, గవర్నర్ కార్యాలయంలో గజ్వేల్ కాంగ్రెస్ నేతలు పాదయాత్రగా వెళ్లి వినతిపత్రం అందజేశారు. గత 15 నెలలుగా కేసీఆర్ గజ్వేల్ ప్రజలకు కనిపించడం లేదని, ఇక్కడి సమస్యలు పరిష్కరించడం లేదని, సుమారు రూ.58 లక్షల జీతభత్యాలు పొంది తమను పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఆయనను బర్తరఫ్ చేయాలని ఆ వినతి పత్రంలో కోరారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు అంక్షారెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయగా మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, న్యాయవాది సాజిద్ బేగ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గీతంలో ఈనెల 27న ప్రతిష్టాత్మక టెడ్ఎక్స్

- హాజరు కానున్న మాజీ మంత్రి పళ్లంరాజు, సౌరబ్ శుక్లా, అటికా, రథిన్ రాయ్, సుబ్బు



నవతెలంగాణ-పటాన్‌చెరు

మరో ప్రతిష్టాత్మక కార్యక్రమం టెడ్ఎక్స్‌కి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్ ప్రాంగణం వేదిక కానుంది. గీతం విద్యార్థిని దీక్షితా చెల్లాపిల్ల టెడ్ఎక్స్ గీతం హైదరాబాద్-2025 నిర్వహణ కోసం అనుమతి పొందినట్టు స్టూడెంట్ లైఫ్ డైరెక్టరేట్ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించింది. 'మార్పుకు ఉత్ప్రేరకాలు' ఇతివృత్తంగా నిర్వహిస్తున్న ఈ టెడ్ టాక్స్ లో విభిన్న రంగాలకు చెందిన అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులు పాల్గొని, తమ ఆలోచనలను విద్యార్థులతో పంచుకోనున్నట్టు తెలిపారు. అనుభవజ్ఞుడైన విధాన రూపకర్తగా పేరొందిన కేంద్ర మానవ వనరుల అభివృద్ధి, రక్షణ శాఖల మాజీ మంత్రి ఎం.ఎం.పళ్లంరాజు ఈ కార్యక్రమంలో పాల్గొని, నాయకత్వం, విద్యా విధానం, పాలనలపై ఆలోచించదగిన దృక్పథాలను పంచుకోనున్నారు. న్యూస్ మొబైల్ వ్యవస్థాపకుడు, ఎడిటర్-ఇన్-చీఫ్, పరిశోధనాత్మక జర్నలిస్టు, గ్లోబల్ ఫ్యాక్ట్-చెకర్ సౌరబ్ శుక్లా- జర్నలిజం, తప్పుడు సమాచారం, డిజిటల్ మీడియా విప్లవాలు గురించి వివరిస్తారు. ప్రముఖ పాత్రికేయురాలు అటికా అహ్మద్ ఫరూకి-ప్రజల అవగాహనను రూపొందించడం, అర్థవంతమైన మార్పు వైపు నడిపించడంలో మీడియా శక్తిపై చర్చించ నున్నారు. ప్రఖ్యాత ఆర్థికవేత్త, భారతదేశ 13వ ఫైనాన్స్ కమిషన్ సలహాదారు డాక్టర్ రథిన్‌రాయ్ అండ్ ఆర్థిక పరివర్తన, విధాన రూపకల్పన, స్థిరమైన వృద్ధి వ్యూహాలను వివరిస్తారు.ది లెర్నింగ్ కర్వ్ ఫౌండేషన్ సహ వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వహణాధికారి సుబ్బు పరమేశ్వరన్ విద్య, విద్యార్థుల అభివృద్ధిని మార్చడంలో భావోద్వేగ మేధస్సు యొక్క కీలక పాత్రపై ప్రముఖంగా చర్చించనున్నారు. సినిమా, జర్నలిజం, రాజకీయాలు, క్రీడలు, డిజిటల్ ప్రభావంతో తమ అనుభవాలను పంచుకోనున్న ప్రముఖుల ప్రసంగాలు గీతం టెడ్ఎక్స్ ఆలోచించదగిన అనుభవాన్ని అందించగలదని ఆశిస్తున్నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఆకర్షణీయమైన సంభాషణలు, శక్తివంతమైన కథలు, భవిష్యత్తును రూపొందించే మార్గదర్శక ఆలోచనలకు బాటలు వేయగలవని వారు అభిలాషిస్తున్నారు. ఈకార్యక్రమంలో పాల్గొని, ఆయా అంశాలపై అవగాహనను ఏర్పరచుకో వాలని విద్యార్థులకు స్టూడెంట్ లైఫ్ డైరెక్టరేట్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో కులవివక్షపై పోరాటాలు



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నేటి ఆధునిక యుగంలో కూడా గ్రామాల్లో కుల వివక్ష అంటరా నితనం ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతు ందని.. అంబే ద్కర్ పూలే స్ఫూర్తితో కుల వివక్షను రూపుమాపేందుకు ప్రతిఘటన పోరాటాలు నిర్వహించాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ పిలుపునిచ్చారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో కేవీపీఎస్, దళిత సామాజిక సంఘాల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. నేటికి దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు ఉన్నాయని.. బతుకమ్మ ఆడనీ యని గ్రామాలు, క్షవరం చేయకపోవడం, దసరా పండుగ సందర్భంగా జమ్మి ఆకు తెంపారని దాడుల్లాంటి అనేక ఘటనలు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నిటిని పారద్రోలటానికి ఉన్న చట్టాలు జీవోలు రాజ్యాంగబద్ధమైన హక్కులను పాలకవర్గాలు అమలు చేయడంలేదన్నారు. ఈ వివక్ష రూపాలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా పూలే, అంబేద్కర్ జన జాతరలు నిర్వహిస్తున్నామన్నారు. కుల వివక్ష అంటరానితనం ఎక్కడ కొనసాగితే అక్కడ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటం నిర్మించాలన్నారు. కులవివక్ష అంటరానితనాన్ని సమూలంగా నిర్మూలనకు కేవీపీఎస్ సన్నద్ధం అవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్‌లో భాగంగా రూ.12లక్షలతో అంబేద్కర్ అభయహస్తం ప్రకటించిందని కానీ ఎటువంటి మార్గదర్శకాలు ఇవ్వలేదన్నారు. జిల్లాలో అనేక గ్రామాల్లో వివిధ రూపాల్లో కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందని అన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా ప్రకటించ ఎకొని వారి స్ఫూర్తితో కులవివక్ష అంటరానితనం పై ప్రతిఘటన పోరాటాలు నిర్మిస్తామన్నారు. రాజకీయ పార్టీలు, ప్రజాస్వామిక వాదులు, అధికారులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జంబల్ సంతోష్, జిల్లా నాయకులు కొఠారి నర్సింలు, అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు బి. కాన్సిరాం, సీఐటీయూ డివిజన్ కార్యదర్శి ఎన్.రమేష్, కేవీపీఎస్ ఖేడ్ డివిజన్ నాయకులు ఎస్.గణపతి, డివైఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి మైపాల్, దళిత సంఘం అధ్యక్షులు నర్సింలు, దళిత సామాజిక సంఘాల నాయకులు బీమసేన, రఘు పండరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇంటివద్ద ఆడుకునే సమయంలో బాలికపై వీధి కుక్క దాడి



నవతెలంగాణ-జగదేవపూర్

ఐదు సంవత్సరాల బాలికపై వీధి కుక్క దాడి చేసిన సంఘటన జగదేపూర్ మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కూరగాయల మార్కెట్ సమీపంలో నివాసం ఉంటున్న సుష్మ బసవరాజ్ కూతురు సానిధ్య పాఠశాల నుంచి ఇంటికి చేరుకున్న తర్వాత సాయంత్రం ఇంటి బయట రోజు మాదిరిగానే ఆడుకునే క్రమంలో వీధి కుక్క ఆమెపై దాడి చేసి ముఖాన్ని తీవ్రంగా గాయపరిచింది. అనంతరం వెంటనే గమనించిన స్థానికులు బాలికను గజ్వేల్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం బాలిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. గ్రామంలో కుక్కలపై గ్రామపంచాయతీ సిబ్బంది శ్రద్ధ తీసుకోకపోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని స్థానికులు వాపోయారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు వీధి కుక్కలపై చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాల రక్షణకు భరోసా కల్పించాలని కోరుతున్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన జడ్జి ధనలక్ష్మి



నవతెలంగాణ-జోగిపేట

కోర్టు ఆవరణలో లిటిల్ పబ్లిక్ కోసం మండల్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ధనలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చలివేంద్రాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సంగమేశ్వర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ స్వాతి గౌడ్ , ఏజీపీ షంషీర్ బేగ్, బార్ అసోసియేషన్ మెంబర్స్ పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న టీజీఐఐసీ నిర్మల జగ్గారెడ్డి



నవతెలంగాణ-కొండాపూర్

రంజాన్ ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరుల ఇఫ్తార్ విందులో టీజీఐఐసి నిర్మల జగ్గారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇఫ్తార్ విందు సోదర భావానికి ప్రతిక అని అన్నారు. మతసామరస్యం, సోదరభావం, ఐకమత్యం వెళ్లి విరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మెన్ వై.ప్రభు, సీడీసీ చైర్మెన్ గడిల రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ సడకుల కుమార్, కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ జీ.నరసింహులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, నరసింహారెడ్డి,శ్రీకాంత్ రెడ్డి మండల నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకి పలువురి పరామర్శ



నవతెలంగాణ-గుమ్మడిదల

నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి ఇటీవల గుండె సంబంధిత సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొంది తిరిగి ఇంటికి వచ్చారు. దాంతో హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో విశ్రాంతి తీసుకున్న ఆయన్ను సీజీఆర్ ట్రస్ట్ చైర్మెన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కుమార్‌గౌడ్‌తో కలిసి సోమవారం పరామర్శించారు. మదన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన శ్రీభద్రకాళి సమేత వీరభద్ర స్వామి కృపాకటాక్షాలతో త్వరగా కోలుకుని ప్రజాసేవలో పాల్గొనాలని ఆకాంక్షించారు. గత కొన్నేండ్లుగా ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన మదన్‌రెడ్డి ప్రజల ఆధార అభిమానాలతో అనారోగ్య పరిస్థితుల నుండి త్వరగా పూర్తిగా కోలుకోవాలని కోరారు.

తృతీయ భాషా పరీక్షకు 99.8శాతం హాజరు

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలో ఎస్ఎస్సి తృతీయ భాషా పరీక్షా సోమవారం ప్రశాంతంగా జరిగిందని జిల్లా విద్యాధికారి ఎస్. వెంకటేశ్వర్లు తెలిపారు. 22403 మంది విద్యార్థులకు గాను 22359 మంది విద్యార్థులు హాజరయ్యారని 44 మంది గైర్హాజరయ్యారన్నారు. 99.8హాజరుశాతం ఉందన్నారు. జిల్లాస్థాయి పరిశీలకులు డైరెక్టర్ అడల్ట్ ఎడ్యుకేషన్‌ఉషారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు. అసిస్టెంట్ కమిషనర్ పండరి నాయక్, పలు పాఠశాలలో పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ ఆఫీసర్స్ 38 పరీక్ష కేంద్రాలను సందర్శించారు.



పాత స్కూల్లోనే నూతన గదులు నిర్మించాలి

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో గల పాత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలోనే నూతనంగా అదనపు గదులు నిర్మించాలని కోరుతూ సదరు గ్రామస్తులు ప్రజావాణిలో కలెక్టర్ వల్లూరు క్రాంతికి సోమవారం విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం గ్రామానికి దూరంగా పాఠశాల కొనసాగుతున్నందున అక్కడికి వెళ్లడానికి విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాబట్టి పాఠశాలను తిరిగి గ్రామంలోకి తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో కంది ప్రవీణ్ యాదగిరి బృందం పాల్గొన్నారు.



ఉపాధి హామీ పనులపై తనిఖీ

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో గల స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై ప్రత్యేక తనిఖీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు, పంచాయతీ సెక్రెటరీ మాణిక్యం, అంగన్వాడి ప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు



గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న సాగర్ శెట్కార్

నవతెలంగాణ-మనూర్

నాగలిగిద్దా మండల కేంద్రానికి చెందిన సంజీవ్ పటేల్ గృహ ప్రవేశ వేడుక సోమవారం జరిగింది. ఈ వేడుకలో కాంగ్రెస్ యువ నేత సాగర్ శెట్కార్ పాల్గొని.. సంజీవ్ పటేల్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు పార్టీ మనూర్ మండలాధ్యక్షులు సుభాష్ పటేల్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంతోష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఉపాధి పనులను ప్రారంభించాలి



నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని గ్రామాల్లో ఉపాధి హామీ పనులను ప్రారంభించి కూలీల సంఖ్యను పెంచాలని ఇన్చార్జి ఎంపీడీవో అంజయ్య తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉపాధి పనులు ప్రారంభించకపోవడంపై కలెక్టర్ ఆగ్రహంతో ఉన్నారన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఉదయం ఎనిమిది గంటల లోపు తమ కార్యాలయంలో ఉండాలని లేనియెడల మెమోలు జారీ చేసి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామపంచాయతీ పరిధిలో పనుల ఎంపిక పట్ల నిర్లక్ష్యం వహించడంపై తీవ్రంగా మండిపడ్డారు. గ్రామానికి సంబంధించిన పనుల విషయంలో ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే ఏపీఓ, టిఏల ద్వారా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుండి చేపట్టిన పనుల రికార్డుల పరిశీలనపై ఆడిట్ జరగనున్నదని.. రికార్డులన్నిటిని పూర్తి చేసుకోవాలని సూచించారు.



వైభవంగా శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ వార్షికోత్సవం

నవతెలంగాణ-పటాన్‌చెరు

మండల పరిధిలోని చిట్కుల్ గ్రామంలో గల శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం వార్షికోత్సవ కార్యక్రమానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన ఆలయాల నిర్మాణాలకు సహకారం అందిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, నాయకులు వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, చిన్న రాములు, గ్రామ పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పట్ల హర్షం



నవతెలంగాణ-వట్‌పల్లి

మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం చేపట్టిన పోరాటం.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కృషితో సాకారమైందని మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రవి అలియాస్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో పెట్టి.. ఆమోదింపచేయడం సంతోషకరమన్నారు. తెలంగాణ ఏర్పాటు కాంగ్రెస్‌తో సాధ్యమైందన్నారు. ఎస్సీ వర్గీకరణ ఒక మైలురాయి వంటిదన్నారు.

సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- ప్రజావాణికి 69 దరఖాస్తులు



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. కలెక్టోరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి 69 దరఖాస్తుదారులు తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు అందజేశారు. రెవెన్యూ శాఖ 25, పౌరసరఫరాల శాఖ 02, సర్వే ల్యాండ్ 3, పంచాయతీ అండ్ పిటి విభాగం 7, పంచాయతీరాజ్ 4, డీఆర్‌డీఓ 3, మున్సిపల్ 10, వెల్ఫేర్ డిపార్ట్మెంట్ 5, విద్యాశాఖ 2, వ్యవసాయ శాఖ 3, పశు వైద్య శాఖ 2, వైద్యం అండ్ ఆరోగ్యశాఖ 3 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతీ అర్జీపై తక్షణ చర్యలు తీసుకుని సమ స్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే, ప్రజల ప్రధాన సమస్యలపై పూర్తి దృష్టి పెట్టి, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డీఆర్ఓ పద్మజరాణి, జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, ఆర్‌డీఓలు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'వాసవి' ఆధ్వర్యంలో ఉచిత మంచినీటి సరఫరా ట్యాంకర్



నవతెలంగాణ-సంగారెడ్డి

వేసవిలో సంగారెడ్డి పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం వాసవి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అందజేసిన ఉచిత మంచినీటి సరఫరా ట్యాంకర్‌ను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం ప్రారంభించారు. వాసవి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత పదేండ్లుగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతీయేటా ఎండాకాలంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం వాసవి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మున్సిపాల్టీకి ట్యాంకర్‌ను అందజేస్తున్న దన్నారు. చలికాలంలో వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం సైతం నిర్వహిస్తున్నదని గుర్తు చేశారు. ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వాసవి స్వచ్ఛంద సంస్థ జిల్లాలో మంచి గుర్తింపు తెచ్చుకుందన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు తోపాజి అనంత కిషన్, మున్సిపల్ కమిషనర్ ఎస్‌సివికె చవాన్, మున్సిపల్ డిప్యూటీ ఇంజనీరింగ్ అధికారి ఇంతియాజ్ అహ్మద్,వాసవి స్వచ్ఛంద సంస్థ, సభ్యులు, సుధాకర్, గంగేరి శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

జిన్నారంలో కోర్టు ఏర్పాటు పనులు

నవతెలంగాణ-జిన్నారం



మండల కేంద్రమైన జిన్నారంలో నూతనంగా మంజూరైన జూనియర్ సివిల్ జడ్జి కం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఏర్పాటుకు సంబంధించిన పనులను బార్ అసోసియేషన్ ప్రతినిధులు పలువురు నాయకులు సోమవారం ప్రారంభించారు. మండల పరిషత్ మాజీ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్‌గౌడ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్దన్ రెడ్డి, అధ్యక్షులు డి.శ్రీధర్ రెడ్డి, అడ్వకేట్స్ బాలకిషన్, రమాకాంత్ సంగారెడ్డి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు ప్రతా పరెడ్డి బృందం హర్షం వ్యక్తం చేశారు. మంజూరు చేసినందుకు హైకోర్టుకు, హైకోర్టు న్యాయవాది పబ్లిక్ ప్రాసిక్యూటర్ సి.ప్రతాప్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తాత్కాలికంగా మండల రెవెన్యూ కార్యాలయం ప్రాంగణంలో గల ప్రస్తుత భవనాన్ని ఉపయోగించేం దుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. శాశ్వత భవనం ఏర్పాటు అయ్యే వరకు తాత్కాలికంగా ఈ భవనాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటామన్నారు. ఈ కోర్టు పరిధిలో నాలుగు పోలీస్ స్టేషన్లు 3 మండలాలను కలుపుకొని జూనియర్ సివిల్ జడ్జి -కమ్- జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టును మంజూరు చేయడం ఆనందంగా ఉందని మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు శ్రీనివాస్‌గౌడ్, ప్రకాష్, ఏ.శ్రీనివాస్, సత్యనారాయణ, బాలకిషన్ ఏజీపీ సుధాకర్, మధుశ్రీ, నాగరాజు, సాయి, రామకాంత్ వెంకట్రామిరెడ్డి. కాంగ్రెస్ నేతలు కోరబోయిన నరేష్ యనగండ్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

సంజీవయ్య కుటుంబంపై దాడి ఖండన





నవతెలంగాణ-పుల్కల్

మండలంలోని గోంగ్లూర్ గ్రామ బహుజన నాయకులు పల్లె సంజీవయ్య ఆయన కుమారుడు క్రాంతిపై జరిగిన దాడిని, తెలంగాణ అంబేద్కర్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్, జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాశపగా ఇమ్మయ్య, పంబాల దుర్గాప్రసాద్‌లు వేర్వేరు ఘటనల్లో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సీ నియోజకవర్గంలోనే ఎస్సీలకు రక్షణ కరువైందన్నారు.పెనుకొండ మురళికృష్ణ అనే సిని నిర్మాత గోంగ్లూర్ సుమారుగా 40 ఎకరాల భూమిని 6 ఏండ్లు కౌలుకు తీసుకొని మునగ తోట వేసి వ్యవసాయం చేసేవాడన్నారు. అలా 6 ఏండ్ల తర్వాత.. కౌలుకు తీసుకున్న భూములను తిరిగి ఇచ్చేయాలని సంబంధిత రైతులు అడగ్గా వారిని బెదిరింపులకు గురిచేసేవాడన్నారు. ఈ క్రమంలోనే పల్లె సంజీవయ్యపై, ఆయన కొడుకు క్రాంతి పైన కత్తులతో దాడి చేశారని.. క్రాంతిని కిడ్నాప్ చేసి కత్తులతో బెదిరిస్తూ హత్య చేసే ప్రయత్నం చేశారన్నారు. మురళీకృష్ణ పైన ఇప్పటికె నాలుగు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు ఉన్నపటికీ.. ఇప్పటి వరకు పోలీసులు అరెస్ట్ చేయలేదన్నారు. ఇప్పటికైనా ఆయనపై మరోసారి అట్రాసిటీ కేసు పెట్టి.. పీడీ యాక్ట్ నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి సంచుల ప్రవీణ్, జిల్లా కార్యదర్శి మొగులయ్య, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్, రిటైర్డ్ టీచర్ రాములు, జెల్ల సురేష్, బీయస్‌పి సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మోహన్, గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగావీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు





నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి వీరన్నగూడెం రాష్ట్రంలోనే ప్రసిద్ధ శైవ క్షేత్రంగా ప్రసిద్ధి గాంచింది. శ్రీభద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల్లో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా సిజిఆర్ ట్రస్ట్ చైర్మెన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి సంధ్యా దంపతులు సోమవారం స్వామివారి అభిషేకం, కుంకుమార్చన ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధిలో భాగంగా లక్షా 20వేల సొంతనిధులతో విలువైన గర్భగుడి ద్వారాలను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ మద్ది ప్రతాప్ రెడ్డి, ఆలయ కార్యనిర్వహణ అధికారి యు శశిధర్ గుప్తా, చిమ్ముల లలిత నరసింహారెడ్డి, చిమ్ముల దీపా నరేందర్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నబోయిన వేణు, అభిశెట్టి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

యునైటెడ్ స్కూల్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని తాటిపల్లిలో లయన్స్ క్లబ్ సాధురం కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. ఈ శిబిరానికి వృద్ధులు పెద్దఎత్తున వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కాగా అవసరమైన వారికి వైద్యులు కంటి పరీక్షలు చేసి అద్దాలను అందజేశారు. 25మంది కంటి సమస్యతో బాధపడుతున్నందున కంటి ఆపరేషన్ల కోసం హైదరాబాద్‌లోని సాధారం కంటి ఆసుపత్రికి తీసుకెళ్తున్నట్లు వైద్యులు తెలిపారు. అలాగే రాయికోడ్ మండలం సంగాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి సహకారంతో కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనైటెడ్ స్కూల్ కరసాండెంట్ తాటిపల్లి మల్లేశం, డైరెక్టర్ అరుంధతి, వేస్టేజ్



విన్నింగ్ టీం ప్రతినిధులు పెంటారెడ్డి, రాజేంద్ర ప్రసాద్, యాదగిరి, వైద్యులు భగవత్, శ్వేత, తాహెజలాల్, స్కూల్ ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ షౌకత్ అలీ, సిబ్బంది పెద్దలోడి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'టిబి'ని మొదటిదశలోనే గుర్తించి చికిత్స తీసుకోవాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



టిబి వ్యాధిని మొదటి దశలోనే గుర్తించి పూర్తికాలం చికిత్స తీసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి బి. రమేష్ అన్నారు. ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ నుంచి డీఎంఅండ్‌హెచ్‌ఓ ఆఫీస్ వరకు ర్యాలీని డీఆర్‌ఓ పద్మజ రాణి సోమారం ప్రారంభించారు. ఈ ర్యాలీలో డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ జి.గాయత్రి దేవి, డీటీసీఓ డాక్టర్ సిఎచ్. అరుణ కుమారి, డెమో ప్రసాద్, డిప్యూటీ డెమో మంగ, మెడికల్ కాలేజీ విద్యార్థులు, పారా మెడికల్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. డీఎంఅండ్‌హెచ్‌ఓ ఆఫీస్ ఆవరణలో గాయత్రి దేవి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి బి. రమేష్ హాజరై మాట్లాడారు. టిబి వ్యాధిని మొదటి దశలోనే గుర్తించి పూర్తికాలం చికిత్స తీసుకోవాలన్నారు. క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డా.గాయత్రి దేవి మాట్లాడుతూ.. జిల్లాలో ఉచితంగా లభిస్తున్న క్షయ నిర్ధారణ పరీక్షలను అందరూ ఉపయోగించుకొని టిబి రహిత సమాజం నిర్మించ టానికి అందరూ కృషి చేయాలన్నారు. జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ సి.ఎచ్. అరుణ కుమారి జిల్లాలో అందిస్తున్న క్షయ వాది నివారణ చర్యలు, క్షయ వ్యాధి గ్రస్తులకు అందిస్తున్న స్కీమ్స్ గురించి వివరించారు. క్షయ వ్యాధి రోగులకు ప్రధానమంత్రి టిబి ముక్త్ అభియాన్ క్రింద నిక్షయ్ మిత్రలా ద్వారా న్యూట్రిషన్ కిట్స్ అందివ్వటం జరుగుడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్‌ఎస్ డాక్టర్ సంగారెడ్డి, డిప్యూటీ, డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సంధ్య రాణి, డీఎల్‌ఓ డాక్టర్ మహేందర్ రెడ్డి, యమ్, ప్రసాద్, చక్రపాణి, వైద్య ఆరోగ్య శాఖా సిబంది నర్సింగ్ కాలేజీ విద్యార్థులు పాలొన్నారు. నిక్షయ్ మిత్రలా ద్వారా న్యూట్రిషన్ కిట్స్ అందివ్వటం జరుగుతుందన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబ రిచిన క్షయ నివారణ సిబ్బందికి, టిబి అలెర్ట్ ఎన్జీవోకు, భవ్య ఎన్జీవోకు, టిబి ఛాంపియన్‌లకు నిక్షయ మిత్రలను సన్మానించి మెమొంటోస్ ప్రదానం చేశారు.

భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక పటాన్‌చెరు



నవతెలంగాణ-పటాన్‌చెరు

మినీ ఇండియాగా పేరొందిన పటాన్‌చెరు నియోజకవర్గం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తోందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. కులం, మతం ప్రాంతాలకు అతీతంగా పరమత సహనం పెంపొందిస్తున్నారన్నారు. ముస్లింల అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామన్నారు. సొంత నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా మసీదులు, అశీర్ఖానాలు నిర్మించడం జరిగిందన్నారు. గత 25 ఏండ్లుగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకుని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నియోజకవర్గ స్థాయి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.వ ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ వక్త, బ్రదర్ షఫీ పరమత సహనంపై ప్రత్యేకంగా బోధనలు చేశారు. అన్ని మతాల సారాంశం ఒక్కటేనని.. కష్టనష్టాలలో ఒకరికొకరు అండగా నిలవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. గత పదేండ్లుగా మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాలి అనిల్ కుమార్, నియోజకవర్గ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

అన్ని మతాల సారం ఒక్కటే

నవతెలంగాణ-జహీరాబాద్



అన్ని మతాల సారం ఒక్కటే అని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తమ అధినేత కేసీఆర్ అన్ని వర్గాల వారిని సమానంగా చూడాలని.. అందరినీ సమానంగా గౌరవించాలని ఆదినుంచి సూచిస్తున్నారని గుర్తు చేశారు. భిన్నత్వంలో ఏకత్వానికి జహీరాబాద్ నిదర్శమన్నారు. అన్ని మతాలు, కులాల వారు కలిసి మెలిసి పండగలు నిర్వహించుకునే చరిత్ర జహీరాబాద్ నియోజకవర్గానికి ఉన్నదన్నారు. డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్ మాట్లాడుతూ.. తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ నియోజకవర్గ బీఆర్ఎస్ మైనారిటీ సహోదరులు, పార్టీ మండలాల అధ్యక్షులు నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మెన్ అల్లాడి నర్సింలు గుప్తా, మాజీ ఆత్మ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, రామకృష్ణారెడ్డి, కలవ చంద్రశేఖర్, అశోక్ షేరి, గుండప్ప యాదవ్, మిథున్ రాజ్, సయ్యద్ మహిఉద్దీన్, షేక్ ఫరీద్, అలీ తల్వార్, మహమ్మద్ వహీద్, మహమ్మద్ అలీ, షేక్ జుబేర్, జలాలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ కోసం జనచైతన్య యాత్ర

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్



రాజ్యాంగ పరిరక్షణ కోసం జనచైతన్య పాదయాత్రను 'జై భీమ్, జై బాపు, జై సంవిధాన్' పేరుతో ఏడాది పాటు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ జూలూరి ధనలక్ష్మి అన్నారు. సోమవారం నారాయణఖేడ్ పట్టణానికి యాత్ర వచ్చిన సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. గ్రామ, పట్టణ, నియోజకవర్గ ప్రతీ పల్లె, ప్రతీ గడపకు పాదయాత్ర ఉంటుందన్నారు. మహాత్మా గాంధీ శతాబ్ద జయంతిలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. పార్లమెంటులో సాక్షిగా అంబేద్కర్‌ను అమిత్ షా అవమానించార న్నారు. ప్రజలందరూ సమానమే అని.. అన్ని మతాలు సమానమే అన్నారు. మతం పేరుతో విభజన సృష్టిస్తున్నారని దాన్ని ప్రతిఘటించడానికి జనాన్ని చైతన్యం చేయడానికి పాదయాత్ర చేయబోతున్నామన్నారు. ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ సెట్కార్ మిగతా నేతలతో మలిదశ సమావేశం ఉంటుందని.. అప్పుడు తమ నిర్ణయాన్ని, పాదయాత్ర మ్యాపును విడుదల చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, సిర్గాపూర్ మాజీ సర్పంచ్ స్వప్న శంకరయ్య, తాహెర్ అలీ, ఎస్సీ సెల్ నాయ కులు సిర్గాపూర్ కృష్ణ, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.



లైసెన్స్ లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు

నవతెలంగాణ-వట్‌పల్లి

ఖరీదు దారు లైసెన్స్ లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తే మార్కెట్ పాలకమండలి నిర్ణయం మేరకు చర్యలు తీసుకుంటామని ఏఎంసి కార్యదర్శి సునీల్ తెలిపారు. మండల కేంద్రంలోని గొర్రెకల్ రోడ్డులో పగిలి హుస్సేన్ పాషా హెచ్‌కె ట్రేడర్స్‌ను సోమవారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులను మోసం చేస్తూ నష్టం కలిగిస్తే చర్యలు తీసుకోక తప్పవన్నారు. ఈ నేపథ్యంలోనే హెచ్‌కె ట్రేడర్స్ షాపు వ్యాపారస్తునికి నోటీస్ అందజేసి షాపులోని సరుకులతో పాటు షాపును సిజ్ చేసినట్లు చెప్పారు. లైసెన్స్ కలిగిన వ్యక్తులే కొనుగోలు చేపట్టాలన్నారు. దళారు లకు అమ్మి మోసపోకుండా తూకం వేసేటప్పుడు రైతులు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆయన వెంట మార్కెట్ సిబ్బంది పాండు మాణిక్యం తదితరులు ఉన్నారు.

IN THE COURT OF THE HON'BLE I.ADDL. JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY

O.S .NO. 895 OF 2024

Between:

Korvi Sai Chandu ...Plaintiffs

AND

Smt.B.Vijaya Laxmi and others ...Defendants

AND

All Concerned ...Defendant No. 4

NOTICE

Take notice that the above named Plaintiffs filed the above suit for Declaration of Plaintiffs as the legal heirs of Late K.Padma vide in O.S.No. 895 OF 2024 before the Hon'ble I.Addl.Junior civil Judge at Sangareddy in respect of suit schedule property i.e.,House bearing No. 2-117 admeasuring an area of 312 Square yards with a plinth area in ground floor 900 Sq.ft and first floor 900 Sq.ft thus the total plinth area comes to 1800 Sq.ft roof covered with Rcc situated at Chaitanya Nagar colony, Patancheru Muncipality, Sangareddy Dist ,Telangana state . The said case is posted on 07-04-2025 at 10:30 A.M for your appearance in person or through an advocate ,failing which the case will be decided Ex-parte.

//By order of court //

B.Sanjeeva Reddy ,
A.Mounika
Advocates - Sangareddy .
Ph: 9849503216,8919137852

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE AT: SANGAREDDY

IA.No. 664 Of 2024

IN

O.S.No. 85 Of 2018

Between:

N.Arjun Reddy ...Petitioner

AND

N.Jayamma & Others ... Respondents

To,

9. Sri. Kaila Devender Reddy S/o. Late RailaRanga Reddy, R/o: Villa No. 22, Osman Nagar Road, Vision Infinity Homes, Tellapur Village, Ramachandrapuram Mandal, Sangareddy District, Telangana State-502032.

10. Smt. M. Padma Devi W/o. Mandha Praveen Kumar R/o. H.No. 1-30-420/2, LaxmiNarayana Colony, near AWHO Vedhvihar, Tirumalagiri, Alwal, Medchal District, Telangana State-500015

11. Sri Reddy Lokeshwar S/o. Reddy DhanaRaju R/o. H.No. 1-10-284/1, Near Begumpet Railway Station, Begumpet, Hyderabad, Telangana State-500016

Notice

Please take notice that the Plaintiff/Petitioner have filed petition vide IA No.664/2024 against you and others to implead the proposed defendants No.9 to 11 as defendants No.9 to 11 in O.S. NO. 85 OF 2018 and the Hon'ble Court was pleased to order for substituted service on you through this news paper for your appearance on 1st April, 2025 at 10.30 AM, and if you fail to appear before the Hon'ble Court on the above said date and time, the matter will be decided in your absence.

//By order of the Hon'ble Court//

Sd/-
P.Chitta Goud
M.Ravi Kumar
E.Bhavani
Advocates, Sangareddy
Ph:9948670351

ట్రాన్స్‌ఫార్మర్‌లను తరలించుటకు వాహనం మంజూరి

- రైతులు హర్షం



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ డివిజన్ పరిధిలోని ట్రాన్స్‌ఫార్మర్‌ల రిపేర్లకు నూతన ఇసుజు వాహనాన్ని ప్రభుత్వం మంజూరి చేసింది. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ తూప్రాన్ డివిజన్ డీఈ గరుత్మంత్ సోమవారం నూతన వాహనాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలోని టీజీఎస్‌పీడీసీఎల్ శాఖ ఈ మొబైల్ వాహనాన్ని మంజూరు చేసినట్లు ఏడీఈ తెలిపారు. తూప్రాన్ డివిజన్ పరిధిలోని మాసాయిపేట, వెల్దుర్తి , శివ్వంపేట, తూప్రాన్, మనోహరాబాద్ మండలాలకు చెందిన రైతులు ఈ మొబైల్ ఉచిత రవాణా సౌకర్యం కలిగిన వాహనాన్ని వినియోగించుకోగలరని తెలిపారు. ఈ వాహనం మంజూరి పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఏఈ వెంకటేశ్వరరావు, విద్యుత్ అధికారులు, లైన్మెన్లు, లైన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

'మైనంపల్లి' కి ఘన స్వాగతం



నవతెలంగాణ-తూప్రాన్

కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లా నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుకు తూప్రాన్‌లోని నర్సాపూర్ చౌరస్తాలో తాజా మాజీ సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చిట్కుల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. మండలం యావాపూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన వారికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు నాయిని యాదగిరి, తూప్రాన్ కాంగ్రెస్ నాయకులు నాగులపల్లి వెంకట్ రెడ్డి, తదితరులు కార్ల కాన్వాయ్‌తో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు.

వరికి తెగులు..దిగుబడిపై దిగులు

- మొగి పురుగు, అగ్గి తెగులుతో ఆందోళన



నవతెలంగాణ-పాపన్నపేట

రైతులు వరి పంట సాగులో ఆరుగాలం శ్రమిస్తున్న అన్నదాతలకు పంట చేతికందే వరకు అనుమానాలే. సాగునీటి సమస్యతో కొన్ని పంట పొలాలు ఎండిపోతుంటే, సాగునీటి సమస్య లేని ప్రాంతాల్లో పంట చేతికందే సమయంలో మెడ విడుపు, అగ్గి తెగులు సోకుతుంది. తెగుళ్లతోపాటు అకాల వర్షాలు సైతం రైతులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. రెండు రోజుల క్రితం కురిసిన వర్షం ఎండిపోతున్న పంట పొలాలకు ఊరట కలిగించినా.. పొట్ట దశలో ఉన్న పంట పొలాల రైతులు వడగండ్లు పడతాయేమోనని భయపడ్డారు.

పాపన్నపేట మండలంలో ప్రస్తుత యాసంగిలో 25వేలు ఎకరాల్లో వరి పంటను సాగు చేశారు. కొడుపాక, ఎల్లాపూర్, పొడ్చన్‌పల్లి, గాంధారిపల్లి, లక్ష్మీ నగర్, కొత్తపల్లి, యూసుఫ్‌పేట, కుర్తివాడ, పాపన్నపేట, మల్లంపేట, తదితర గ్రామాల్లో రైతులు తెగుళ్లతో పాటు సాగు నీటి సమస్యతో పంట పొలాలు కాపాడుకోవడానికి తంటాలు పడుతున్నారు. బోరుబావులు నీరు తగ్గడంతో రైతులు ఆందోళనకు చెందుతున్నారు. కొత్తగా మొగిపురుగు సోకి వరికి తెల్ల కంక్కి పోతుందనే రైతుల ఆవేదన చెందుతున్నారు. పంటలను కాపాడుకోవడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. అయినా పలువురి రైతుల పంట పొలాలు ఎండిపోయాయి. సాగు నీటి సమస్య లేని గ్రామాల రైతులు పంట పొలాలను తెగుళ్ల తాకిడి నుంచి కాపాడుకోవడానికి తంటాలు పడుతున్నారు. చాలా గ్రామాల్లో వరి పొలాలు ప్రస్తుతం గొలక దశలో ఉన్నాయి. అగ్గి తెగులు సోకి వరి గొలకలు ఎండిపోతున్నాయి. ఎన్ని మందులు పిచికారీ చేసినా అగ్గి తెగులును నివారించలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి పొలానికి సోకుతున్న అగ్గి తెగులు ఆగకపోతే దిగుబడి తగ్గిపోయి పెట్టుబడులు వచ్చే అవకాశాలు సైతం లేవంటున్నారు.

పంట వేసినప్పటి నుంచే తెగుళ్లు..



కిషన్ రెడ్డి పాపన్నపేట

రెండున్నర ఎకరాల పొలంలో వరి పంట సాగు చేస్తున్న, పంట వేసిన సమయం నుంచి అన్ని తెగుళ్లే వస్తూ న్నాయి. ఎన్నో రకాల మందులను స్ప్రే చేసిన పంట చేతికి వచ్చేసరికి దిగుబడి ఏ విధంగా వస్తదని దిగులుగా ఉంది.

మందులు పిచికారీ చేయాలి



నాగ మాధురి , మండల వ్యవసాయ అధికారి

అగ్గి తెగులు నివారణకు రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని మందులు పిచికారీ చేస్తే తెగులు సోకకుండా కాపాడుకోవచ్చు.

మూడు సార్లు మందు కొట్టినా..

శ్రీశైలం కొడపాక

వరి పంటను సాగు చేసినా, సమయానుకూలంగా మందులు చల్లినా, ఇప్పటివరకు మంచిగానే ఉంది. గొలక దశ వచ్చేసరికి అగ్గి తెగులు సోకి గొలక ఎండిపోతంది. తెగులు నివారణకు మూడుసార్లు మందు కొట్టినా ఆగడం లేదు. ఇప్పుడు మందు కొట్టినా పని చేయదంటున్నారు. దిగుబడి ఏ విధంగా వస్తుందో అర్థం కావడం లేదు.

ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు



నవతెలంగాణ-నిజాంపేట

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపర్చాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు రాజగోపాలగౌడ్ అన్నారు. మండలంలో నిర్వహించిన ఎస్టీయు కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీఆర్సీ నివేదికను తెప్పించుకుని అమలు పర్చాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను ఇవ్వాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీకాంత్, రాష్ట్ర కార్యదర్శి. ఎర్ర.రాజు, జిల్లా బాధ్యులు శివప్రసాద్, నరేష్, సత్యనారాయణ, సతీష్, శ్రీనివాస్, నర్సాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఉపాధి హామీ పనులు



నవతెలంగాణ-నిజాంపేట

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకంలో భాగంగా నందగోకుల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టారు. ముళ్ళపొదలు, చెత్త చెదారం, తొలగించారు. గ్రామస్తులంతా కలిసి విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ఉపాధి హామీ పనులు చేస్తున్నామని ఫీల్డ్ అసిస్టెంట్ తెలిపారు. నాలుగు గంటలు తప్పకుండా పని చేస్తేనే ఫోటో తీయడం జరుగుతుందని, లేనియెడల ఆన్‌లైన్‌లో తీసుకోదన్నారు.

విద్యుత్ షాక్‌తో మరణించిన బాలయ్యకు న్యాయం చేయాలి

- విద్యుత్ నియంత్రణ మండలి సలహా సభ్యులు శశిధర్ రెడ్డి



నవతెలంగాణ-పాపన్నపేట

పొలం పనులు చేసుకుంటు విద్యుత్ షాక్‌తో మరణించిన బట్టి బాలయ్య కుటుంబానికి సత్వర న్యాయం చేయాలని విద్యుత్ నియంత్రణ మండలి సలహా సభ్యులు, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రమైన పాపన్నపేటకు చెందిన బట్టి బాలయ్య, పొలాన్ని కౌలుకు తీసుకొని, వ్యవసాయ పనులు చేస్తుండగా విద్యుత్ షాక్‌తో మరణించారని చెప్పారు. ఎస్ఇ,డిఇ, ఏడి, ఏఇలు స్పందించి, బాలయ్య కుటుంబానికి పరిహారం వచ్చే విధంగా చూడాలని, వారి కుటుంబానికి సత్వర న్యాయం చేయాలని కోరారు.

బుడగ జంగాల ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు పాలాభిషేకం



నవతెలంగాణ-నర్సాపూర్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలపడంతో సోమవారం నర్సాపూర్ పట్టణంలోని చిల్డ్రన్ పార్కులో బుడగ జంగాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. బుడగ జంగాల హక్కుల దండు రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింలు, మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు మన్నె పోచయ్యలు మాట్లాడుతూ బుడగజంగాలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, శీను, రాజు, మల్లేష్, పోచయ్య ,సాలయ్య సిద్దయ్య దుర్గేష్, నాగేష్, శీను తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ అప్పగింత

- బీజేపీ జిల్లా అధ్యక్షులు వల్దాస్ మల్లేష్ గౌడ్



నవతెలంగాణ-నర్సాపూర్

మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు తన సొంత నిధుల నుంచి కొనుగోలు చేసిన అంబులెన్స్ ను సోమవారం నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ పావనికి మెదక్ జిల్లా అధ్యక్షుడు వల్దాస్ మల్లేష్ గౌడ్ అప్పగించారు. ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ మెదక్ ఎంపీ రఘునందన్ రావు తన పుట్టినరోజు కానుకగా ఆయన పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు ఆయన సొంత డబ్బులతో అంబులెన్స్‌లను కొనుగోలు చేసి ఆయా నియోజకవర్గాల ప్రభుత్వ ఆసుపత్రులకు ఉచితంగా విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీజేపీ నాయకులు బాలరాజ్, అరవింద్ గౌడ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అగ్నిగుండాలు, బోనాల ఊరేగింపు



నవతెలంగాణ-నర్సాపూర్

హత్నూర మండల పరిధిలోని శేరఖాన్‌పల్లి గ్రామ సమీపంలో అటవీ ప్రాంతంలో వెలసిన పలుగు మీది పోచమ్మ తల్లి దేవాలయం జాతర ఉత్సవాలో రెండో రోజు సోమవారం అగ్నిగుండాలు, బోనాలను ఘనంగా నిర్వహిం చారు. బోనాల ఊరేగింపులో మహిళలు బోనాలను తలపై పెట్టుకుని, పోతరాజుల విన్యాసాల మధ్య శివశతుల ఆటపాటల మధ్య ఘనంగా బోనాలను ఊరేగించారు. అనంతరం అమ్మవారికి సమర్పించారు. మూడోరోజు మంగళవారం బండ్ల ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మెన్ మల్లగౌడ్, కార్యనిర్వాహణాధికారి దేవనాదం తెలిపారు. ఈ జాతర ఉత్సాహాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడమైందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పటేల్ దశరథ, కే.లక్ష్మణ్ గౌడ్, కే.స్వామి, జి.శంకరయ్య, కే.స్వరూప, ఎం.శ్రీకాంత్ తదితరులున్నారు.

సీతారాములవారి నవరాత్రి కళ్యాణ ఉత్సవాలు

నవతెలంగాణ-తూప్రాన్

ఏప్రిల్ 6న నిర్వహించే సీతారాముల వారి కళ్యాణం సందర్భంగా ఈ నెల 26న రాముల వారి దేవాలయం వద్ద సమావేశం ఏర్పాటు చేయనున్నారు. కావున సమావేశ కార్యక్రమానికి కమిటీ మెంబర్లు, కుల సంఘాల పెద్దలు, కార్యక్రమానికి సహకరించే వాళ్లు మున్సిపల్ ప్రముఖులు, నాయకులు హాజరు కావాలని తూప్రాన్ మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్, ఆలయ కమిటీ అధ్యక్షులు బజారులు రవీందర్ కోరారు.

సాగు నీటిని పొదుపుగా వాడుకోవాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-కొల్చారం, కౌడిపల్లి

జిల్లాలో వరి పంటలకు సాగు నీరును పొదుపుగా వాడుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామంలో రైతులు పండించిన వరి పంట పొలాలను కలెక్టర్ పరిశీలించారు. అందులో రైతు ముత్యం నరసింహులుకు చెందిన మూడెకరాల వరి పంటను కలెక్టర్ పరిశీలించి, రైతులతో మాట్లాడుతూ.. పంట కోతకు వచ్చేందుకు పట్టేకాలం, సాగునీరును పొదుపుగా వాడే పద్ధతి, వరి పంటకు ఇంకా ఎన్ని తడులు అవసరం, గత ఏడాది వరి పంట సాగు వివరాలు, ఏ రకం ధాన్యం సాగు చేస్తున్నారని రైతులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 2 లక్షల ఎకరాలు వరి సాగు చేశారని ఇరిగేషన్ ద్వారా రైతులు వేసిన వరి పంటకు సమృద్ధిగా సాగునీరు అందుతుందన్నారు. వ్యవసాయ అధికారుల ద్వారా రైతులు పండించిన పంటలపై ఎప్పటికప్పుడు తగిన సలహాలు, చూచనలు అందిస్తూ రక్షణా చర్యలు చేపడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన అంటేనే అక్రమ అరెస్టులా....?

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-శివ్వంపేట

రాష్ట్రంలో మార్పు వస్తుందిని ఆశ చూపించి ప్రజలను మోసం చేయడమే ప్రజాపాలననా. అని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్స్‌కు బడ్జెట్‌లో ఫిక్స్ వేతనం రూ.18లు కేటాయించాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఛలో కమిషనరేట్ వెళ్తుండగా అక్రమంగా పోలీసులు అరెస్టులు చేయడం ప్రభుత్వానికి తగదని మహేందర్ రెడ్డి మండిపడారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశ వర్కర్లకు ఫిక్సుడు వేతనం రూ. 18 లు ప్రకటించే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని ఆయన స్ప ష్టం చేశారు. ఆశ వర్కర్లకు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు వర్తిం పచేయాలని, అదనపు పనులకు అదనపు వేతనం ఇవ్వాలని, పారితోషకం లేని పనులను ఆశ వర్కర్లతో చేయించరాదని ఆశ వర్కర్లపై అధికారుల వేధింపులు ఆపాలని, పిఎఫ్-ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, పండగ సెలవులు, వారాంతపు సెలవులకు సర్క్యులర్లు ఇవ్వాలని, ఆశాలకు పనిభారాన్ని తగ్గిం చాలని డిమాండ్ చేశారు. మెదక్ జిల్లాలో అరెస్టు చేసిన ఆశాలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

నేడు ముప్పిరెడ్డిపల్లిలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం



నవతెలంగాణ-మనోహరాబాద్

వీఎస్‌టీ. ఇండస్ట్రీస్ సహాయ సహకారంతో 25వ తేదిన ముప్పిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి సీఈవో ప్రొఫెసర్ శ్రీరాములు ఆదేశాలతో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగం శ్రీనివాసరావు, జిల్లా శాఖ చైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, కోశాధికారి డి. జి. శ్రీనివాస శర్మలు తెలిపారు. మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. వైద్య పరీక్షల అనంతరం ఉచితంగా మందులను కూడ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అవసరం ఉన్న వారికి ఆపరేషన్లు కూడా ఉచితంగానే చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు ముప్పిరెడ్డిపల్లెకు చేరుకొని గ్రామపంచాయతీ ఆవరణలో కరపత్రాలు విడుదల చేసి, వివిధ పార్టీల నాయకులతో చర్చించారు. వైద్య శిబిరం విజయవంతం కావడానికి కృషి చేయాలని కోరారు. వైద్య శిబిరంలో పాల్గొనాలని గ్రామస్తులను కోరారు. రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు, లక్ష్మణ్ యాదవ్, దామో దర్ రావు, సతీష్, ఆశా వర్కర్ లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీకి బడుగు బలహీన వర్గాల ప్రజలు నచ్చరు

- జై బాపు జై భీమ్ జై సంవిధాన్‌ను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాలి
- కోవర్టు రాజకీయాలను ప్రోత్సహిస్తున్న బీఆర్ఎస్



నవతెలంగాణ-నర్సాపూర్

బీజేపీకి బడుగు బలహీన వర్గాల ప్రజలు నచ్చరని మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు అన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ కళ్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ అధ్యక్షత వహించారు. బీసీ కార్పొరేషన్ చైర్మన్ మెదక్ ఇన్చార్జి నూతి శ్రీకాంత్ గౌడ్, మత్స్య కార్పొరేషన్ చైర్మన్ నర్సాపూర్ ఇంచార్జ్ సాయికుమార్‌లు హాజరు కాగా ముఖ్యఅతిథిగా మైనంపల్లి హనుమంతరావు హాజరై మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం స్వాతంత్ర సమరయోధులను, రాజ్యాంగ నిర్మాతలను అవమానిస్తుందని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఆదాని అంబానీ వంటి కార్పొరేట్ శక్తుల చేతుల్లో దేశాన్ని పెట్టాలని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. వారి చేతుల్లోకి దేశం వెళితే మన బ్రతుకులు భద్రంగా ఉంటాయా అని మీరే ఆలోచించుకోవాలన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై అమిత్‌షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించరానిదన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకురావడం జరుగుతుందన్నారు. బీసీ కుల గణన ఎస్సీ వర్గీకరణ బిల్లు వంటి సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను సమానత్వంగా చూసే పార్టీ అని బడుగు బలహీన వర్గాలను కాపాడుకునే పార్టీ అని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ 10 సంవత్సరాల కాలంలో ఎంత అప్పు చేసిందో ఆ పార్టీకి చెందిన నాయకులు అంత సంపాదించుకున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ కోవర్టు రాజకీయాలను ప్రోత్సహిస్తుందని విమర్శించారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో తీసుకువెళ్లి స్థానిక సంస్థల్లో సత్తా చాటాలన్నారు. అనంతరం జై బాపు , జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాలను గ్రామాల్లో ప్రచారం చేస్తామని కార్యకర్తల చేత ప్రతిజ్ఞ చేయించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్, నర్సా పూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, టీపీసీసీ రాష్ట్ర నాయకులు సుప్రభాత రావు, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, వెంకట్రాంరెడ్డి, రాజు యాదవ్ నరేందర్ రెడ్డి, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జల సంరక్షణకు సేహగల్ స్వచ్ఛంద సంస్థ కృషి



నవతెలంగాణ-వెల్దుర్తి

జలం మానవాళితో పాటు జీవరాసులన్నిటికీ ఎంతో ముఖ్యం. నీటి అవసరాలు పెరుగుతుండగా జలం నిల్వ తగ్గిపోతుంది. మరోవైపు సాగు విస్తీర్ణం, జనవాసాలు పరిశ్రమలు పెరుగుతున్నాయి. దీంతో నీటి అవసరం మరింత పెరుగుతుంది. మానవుడు ఇష్టం వచ్చినట్లుగా భూగర్భ జలాలను సైతం వినియోగిస్తున్నారు. ఫలితంగా రోజురోజుకీ భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. దీంతో ప్రభుత్వం జల సంరక్షణ ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పిస్తుంది. వర్షపు నీటిని భూమిలో ఇంకేటట్లు చేయాలని, తద్వారా భూగర్భ జలాలను పెంచాలని కృషి చేస్తుంది. ప్రభుత్వ కృషికి పలు స్వచ్ఛంద సంస్థలు తోడ్పడుతున్నాయి. అందులో భాగంగానే సెహగల్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా మండలంలో చెక్ డ్యాములతో పాటు చెరువుకుంటల మరమ్మతులు పూడికతీత వంటి వాటిని అభివృద్ధి చేసి రైతులకు నీరు అందించే దిశగా వెళుతుంది. సోమవారం పనులను పరిశీలించగా దామరంచ గ్రామంలో తమ్ముడి చెరువులో పూడికతీత చెరువు కట్ట మరమ్మతులు, చెరువు శిఖం వరకు రోడ్డు వంటి కార్యక్రమాలకు రూ.16 లక్షల వ్యయంతో పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని సెహగల్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ బృందం సభ్యులు తెలిపారు. చెరువులో పూడిక తీత చెరువు కట్ట మరమ్మతులు పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నారు. వర్షపు నీరు వృధా పోకుండా ఫుల్ ట్యాంక్ లెవల్లో రూ.20 వేల మిలియన్ల నీటిని పొదుపు చేసుకొని వ్యవసాయ రంగానికి ఎంతో తోడ్పాటు ఉంటుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో సేహగన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వెల్దుర్తి ఉమ్మడి మండలాల్లో జల సంరక్షణ పనులు చేపట్టారు. మండల పరిధి మానేపల్లి వాగుపై రూ.50 లక్షలతో చెక్ డ్యాం నిర్మించి పూర్తిచేసి నిర్వాణ బాధ్యతలు రైతు సంఘానికి అప్పగించారు. తద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు 150 ఎకరాలకు సాగునీటి కొరత తీరుతుందని నీటిపారుదల శాఖ అధికారులు అంటున్నారు. చుట్టుపక్కల పొలాల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అక్రమ అరెస్టులు సరికావు

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కదారి నాగరాజు



నవతెలంగాణ-నర్సాపూర్

సమస్యలు పరిష్కరించాలని శాంతియుతంగా నిరసన తెలపాలని అనుకున్న ఆశా వర్కర్లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచడం ఎంతవరకు సమంజసమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కదారి నాగరాజు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లకు బడ్జెట్లో కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు వర్తింపజేయాలని, అదనపు పనులకు అదనపు వేతనం ఇవ్వాలని, పారితోషకం లేని పనులను ఆశా వర్కర్లతో చేయించరాదని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ఏఐటీయూసీ నాయకులు నంద, ఆశా వర్కర్లు ఉన్నారు.

ఆషా వర్కర్ల అక్రమ అరెస్టులను ఖండించాలి

- సీఐటీయూ జిల్లా కోశాధికారి జీ.భాస్కర్



నవతెలంగాణ-దుబ్బాక

సీఐటీయూ ఆధ్వర్యంలో ఆషా వర్కర్లు తమ హక్కుల కొరకు శాంతియుతంగా సోమవారం చలో హైదరాబాద్ కమిషనరేట్ ధర్నాకు వెళుతున్న ఆషా వర్కర్లను రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో అక్రమ అరెస్టులు చేయడాన్ని సీఐటీయూ జిల్లా కోశాధికారి జీ.భాస్కర్ ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశాలకు కనీస వేతనంగా రూ.18 వేలు అమలు చేస్తామని హామీనిచ్చి అమలు చేయడం లేదని విమర్శించారు. ఆశాలకు ప్రమోషన్, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలను పరిష్కారం చేయకుండా జిల్లా వ్యాప్తంగా ఆశా వర్కర్లను అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మరణిస్తే మట్టి ఖర్చుల కింద రూ.50 వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్,సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చి అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించనట్లయితే పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆషా వర్కర్లు దేవలక్ష్మి, వసుంధర, బాబాయి, లత తదితరులు పాల్గొన్నారు

చలో అసెంబ్లీకి వెళ్తున్న ఆశా వర్కర్లను అరెస్టు చేసిన పోలీసులు

నవతెలంగాణ-తూప్రాన్

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీని ముట్టడించడానికి చలో అసెంబ్లీ కార్యక్రమానికి నిజామాబాద్, ఆదిలాబాద్, కామారెడ్డి జిల్లాల నుంచి బయలుదేరిన ఆశ వర్కర్లను తూప్రాన్ అల్లాపూర్ టోల్ ప్లాజా వద్ద అడ్డుకొని పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న ఆశా వర్కర్లను అక్రమంగా అడ్డుకొని సుమారు 50 మంది ఆశా వర్కర్లను అరెస్టు చేసి తూప్రాన్ పోలీస్ స్టేషన్‌కు తరలించి, స్వంత పూచీకత్తుపై ఆశ వర్కర్లను తూప్రాన్ పోలీసులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఎస్ఐ జి.శివానందం, వెల్దుర్తి ఎస్సై రాజు , కానిస్టేబుల్‌లు తదిత రులు ఉన్నారు.



వేర్వేరు ఘటనలలో కేసులు నమోదు

- ఎస్ఐ మధుకర్‌రెడ్డి



నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలో సోమవారం జరిగిన వేర్వేరు ఘటనలలో కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ మధుకర్‌రెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దొంతి గ్రామానికి చెందిన కట్లే నర్సిములు (49) చేపలు పట్టుటకు కుందలమ్మ చెరువులోకి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి ఆదివారం వెళ్లగా సాయంత్రం 5 గంటల సమయమైన నర్సిములు ఇంటికి తిరిగి రాకపోవడంతో అనుమానంతో అక్కడికి వెళ్లి చూడగా నర్సిములుకు సంబందించిన టీవీఎస్ ఎక్స్ఎల్ మోటారు సైకిల్‌తో పాటు చెప్పులు, బట్టలు చెరువు కట్టపై ఉన్నాయని చెరువులో గాలించగా సోమవారం ఉదయం 10 గంటలకు నర్సిములు శవం చెరువులో నీటిపై తేలి ఉండడంతో పోలీస్ సిబ్బంది, గ్రామస్తుల సహాయంతో శవాన్ని బయటకు తీసినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి అన్న పోచయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మహిళపై దాడి ఘటనలో కేసు నమోదు

మండలంలోని కొంతాన్‌పల్లలో మల్లన్న జాతర సందర్భంగా కుండలు అమ్ముకోను విషయంలో మహిళపై దాడి చేసిన విషయంలో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు.

సమస్యలస సత్వర పరిష్కారానికి ప్రజావాణి

- జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి

నవతెలంగాణ-సిద్దిపట కలెక్టరేట్



ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లా అదనపు కలెక్టర్లు గరీమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్‌లతో కలిసి ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి పలువురు అర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో భూ సంబంధిత, హౌసింగ్, ఆసరా పించన్ల, ఇతర అర్జీలు మొత్తం 71 వచ్చాయి. అర్జీదారులకు న్యాయం చేసి తిరిగి అర్జీ పెట్టుకోకుండా పని చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల ముందస్తు అరెస్టు

- ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి
- ఆశా వర్కర్స్ యూనియన్ మండల నాయకురాలు పోట్టోల్ల భాగ్య

నవతెలంగాణ-మర్కుక్



ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టారు. సోమవారం మర్కుక్ మండల పరిధిలోని ఆశా వర్కర్లను ఉదయం 6 గంటల అక్రమంగా అరెస్టు చేశారని ఆశా వర్కర్ల సంఘం మండల నాయకురాలు పోట్టోల్ల భాగ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలలో ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 18 వేలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. గతంలో హామీ ఇచ్చిన విధంగా రూ. 50 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని, ఆశా వర్కర్ల అందరికీ ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు రాణి, లక్ష్మి, లలిత, లక్ష్మీబాయి తదితరులున్నారు.

ఉగాది నుండి సన్న బియ్యం పంపిణీపై సమీక్ష

నవతెలంగాణ-మద్దూరు



ఉగాది నుండి రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేసేందుకు కసరత్తు చేస్తుండడంతో సన్న బియ్యం పంపిణీపై మద్దూరు, దూళ్మిట్ట, మండలాల్లోని తహసిల్దార్ కార్యాలయాలలో రేషన్ డీలర్లతో సమీక్ష సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారులు మధుసూదన్, ఏజీ రహీంలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు సన్నబియ్యం ఉగాది నుంచి పంపిణీ చేస్తుందని వారు తెలిపారు. రేషన్ షాపుల్లో ఉన్న దొడ్డు బియ్యాన్ని గోదాములకు పంపించి, సన్న బియ్యం తెచ్చుకోవాలని డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు రవీందర్, రమేష్, అన్వర్, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు ఎండి కరీం, డీలర్లు తదితరులు ఉన్నారు.

తెలంగాణ టైక్వాండో అసోసియేషన్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మర్కుక్



హైదరాబాదులోని సెయింట్ మాజ్ స్కూల్, మలక్ పేట్‌లో టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శిలతో ఆదివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ భవిష్యత్ కార్యాచరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రదాన కార్యదర్శి వాహజ్ అలీ, వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం కృష్ణ, కోశాధికారి మారుతీలు హజరయ్యారు. అనంతం వారు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు, యువకులు నేర్చుకున్న ఓలంపిక్ రికగ్నైజ్డ్ టైక్వాండో విద్యకు సంబంధించిన సర్టిఫికెట్ భవిష్యత్తులో ఉపయోగపడుతుందన్నారు. క్రీడని ప్రతి ఒక్కరు తప్పకుండా నేర్చుకోవాలని తెలియచేశారు.

ఆలయ నిర్మాణానికి రూ. 25 వేల విరాళం

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండల కేంద్రంలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం నిర్మాణ పనుల సహాయార్థం ప్రముఖ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి రూ. 25 వేల విరాళం అందించారు. సోమవారం నంగునూరు దేవులపల్లి కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా, ఈ విరాళం అందించారు.ఈ కార్యక్రమంలో దేవులపల్లి బాలరాజు, దేవులపల్లి బిక్షపతి, భూమయ్య, బాలయ్య, కనకరాజు, మహేందర్, చంద్రయ్య, రాజెల్లయ్య ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న ఏసిపి మధు

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



సిద్దిపేట జిల్లా హనుమాన్ నగర్ పెద్దమ్మ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా పెద్దమ్మతల్లిని సిద్దిపేట ఏ సి పి మధు, టూ టౌన్ సీఐ ఉపేందర్‌లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎసిపి మధు టూ టౌన్ సిఐ ఉపేందర్లను పెద్దమ్మ దేవాలయం సభ్యులు సన్మానించారు ఈ సందర్భంగా ఎసిపి మధు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుర్బిక్షంగా ఉండాలని, పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు జెట్టి తిరుపతి జట్టు రాజేష్ , బాలయ్య,యాట యాదగిరి యాట రాజేష్, , యమధర్మ రాజు మనోజ్ మహేష్ శ్రీనివాస్ రాకేష్ యాదగిరి, నర్సింగారావు, కొంతం శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవ్‌పూర్ గ్రామానికి చెందిన రాచకొండ బుచ్చమ్మ (73) అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మండల రజక సంఘం నాయకులు గజ్వేల్ నియోజకవర్గం రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో సోమవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి రూ.5000ల, ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాచమల్ల ఎల్లేష్ మాట్లాడుతూ మండల రజక సంఘం ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాల నుంచి మండలంలోని రజకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు రాచకొండ యాదగిరి, వడ్లకొండ శ్రీనివాస్, రాచకొండ బాల్ నరసయ్య, అక్కారం నర్సింలు, రాచమల్ల నర్సింలు తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ సిద్దిపేట డిపో మేనేజర్‌గా రఘు

నవతెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేట బస్సు డిపో మేనేజర్‌గా టి.రఘు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన వై.సుఖేందర్ రెడ్డి బదిలీపై పరిగి డిపోకు వెళ్లగా, ఆయన స్థానంలో హైదరాబాద్ నుంచి బదిలీపై సిద్దిపేట డిపోకు రఘు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిపోను లాభాల బాటలో తీసుకురావడంతో పాటుగా, కార్మికుల శ్రేయస్సు, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. అందుకు ప్రతి ఒక్కరు సమిష్టిగా విధులు నిర్వహించాలని, సహకరించాలని కోరారు.


మహిళ రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు

నవతెలంగాణ-వర్గల్

వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా ఎస్ఎంఏఎం పథకం (సబ్ మిషన్ అన్ అగ్రికల్చర్ మెకానైజాషన్) ద్వార 50 శాతం రాయితీతో వ్యవసాయ పనిముట్లును మహిళకు అందించనున్నట్లు మండల వ్యవసాయ అధికారిణి శేష శయన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాయితీ పొందే వారు మహిళ రైతులై ఉండాలని అన్నారు. మహిళ రైతులు తమ పాసు పుస్తకం, రేషన్ కార్డు, సంబంధిత పత్రాలు జతచేసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ పథకంలో భాగంగా వ్యవసాయ పనిముట్లు.. బ్యాటరీ స్ప్రేయర్, పవర్ స్ప్రేయర్స్, ట్రాక్టర్ సంబంధిత పనిముట్లు కల్టివేటర్, రోటోవేటర్, కెజీవిల్స్, తదితర వ్యవసాయ పనిముట్లు పథకంలో భాగంగా అందుబాటులో ఉంటాయని తెలిపారు. అర్హులైన మహిళ రైతులు సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకున్న వైకుంఠం

నవతెలంగాణ - సిద్దిపేట



పాండిచ్చేరిలో జరిగిన యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ పీస్ కౌన్సిల్ జర్మనీ కాన్ఫరెన్స్, అవార్డు కార్యక్రమంలో భాగంగా కళా రంగంలో చేసిన సేవలకు, ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ జర్మనీ నుంచి డాక్టర్ ఆఫ్ లెటర్స్, మ్యూజిక్, సోషల్ సర్వీసు విభాగాలలో గౌరవ డాక్టరేట్ అవార్డు రావడం సంతోషంగా ఉందని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న వైకుంఠం తెలిపారు. ముఖ్య అతిథి, గౌరవ రిజిస్ట్రార్ సంస్కృత పురాతన యోగా యూనివర్సిటీ జర్మనీ గోపి కన్నన్, హ్యూమన్ రైట్స్ సౌత్ ఏషియా డైరెక్టర్ ఖాదర్ వేలు, అంబాసిడర్ డాక్టర్. ఆర్. సురేష్ బాబు ఈ అవార్డును అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. జి. సునీత, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. పి. అయోధ్య రెడ్డి, సీఓఈ డాక్టర్. గోపాల సుదర్శనమ్, ఐ.క్యూ. ఏ.సి. కోఆర్డినేటర్ డాక్టర్. సి. హెచ్. మధుసూదన్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్. ఎం. శ్రద్ధానందం, ఇతర ప్రోగ్రామ్ ఆఫీసర్స్, ఇన్చార్జి పీ. డి. కే విశ్వనాథమ్, ఇతర టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ సిబ్బంది ఆయనను అభినందించారు.

గజ్వేల్ కాంగ్రెస్‌లో విభేదాలకు చెక్

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ కాంగ్రెస్‌లో గ్రూప్ తగాదాలకు సీఎం రేవంత్ రెడ్డి చెక్ పెట్టారు. సోమవారం గజ్వేల్‌లోని రెండు గ్రూపులను ఆయన కలిపినట్ల రాష్ట్ర ముఖ్య నాయకులు తెలిపారు. గత ఏడాదిన్నరకాలంగా మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావుల మధ్య విభేదాలు రావడంతో ఎవరికి వారే ప్రభుత్వ కార్యక్రమాలు, సభలు, సమావేశాలు నిర్వహించుకున్నారు. విలేకరుల సమావేశాలు నిర్వహించుకుని ఒకరిని ఒకరు విమర్శించుకున్నారు. ఇటీవల ములుగు మండలం బండ మైలారం గ్రామంలో ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి ముందే రెండు గ్రూపులు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఈ రెండు గ్రూపుల వారు అసెంబ్లీ ఎన్నికల ముందు టికెట్ల కోసం ఘర్షణ పడ్డారు. చివరకు టికెట్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి దక్కినప్పటికీ ఓటమి చెందారు. నియోజకవర్గంలో నామినేటెడ్ పదవుల విషయంలో ఇరువర్గాలు మళ్లీ పోటీ పడుతున్న నేపథ్యంలో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నియోజకవర్గానికి ఇన్చార్జిగా వచ్చిన నాయకులకు నర్సారెడ్డి తరచుగా ఫిర్యాదులు చేశారు. దీనిపై స్పందించిన అధిష్టానం ఇరువర్గాలను కలిపే ప్రయత్నంలో భాగంగా మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు రంగంలోకి దించి ఇరువర్గాలను కలిపే ప్రయత్నం చేసింది. రెండు వర్గాలతో రెండు మూడు సార్లు సమావేశమై నిర్ణయాలు తీసుకున్నారు. నామినేటెడ్ పదవుల విషయంలో ఇరు వర్గాలకు సమానంగా ఉండాలని సూచించడంతో శ్రీకాంత్ రావు వర్గానికి చెందిన నాయకులు మద్దూరు మల్లారెడ్డికి ఆత్మ కమిటీ చైర్మన్ దక్కింది. మిగతా నామినేటెడ్ పదవుల విషయంలో నర్సారెడ్డికి పూర్తి బాధ్యత ఇచ్చినట్టు తెలుస్తుంది. అధికార ప్రతినిధిగా కొనసాగుతున్న బండారు శ్రీకాంత్‌రావుకు భవిష్యత్తులో కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఇస్తామని భరోసా ఇచ్చినట్టు తెలుస్తుంది. ఇదిలాఉండగా మంత్రి శ్రీధర్ బాబు మధ్యవర్తిగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు సీఎం రేవంత్ రెడ్డి వద్దకు తీసుకపోయి సమావేశ పరిచి, ఇరువురిని కలిపినట్లు తెలిసింది. దీంతో నియోజకవర్గంలో కొంతకాలం గ్రూప్‌లకు సీఎం రేవంత్ రెడ్డి చెక్ పెట్టినట్లయింది. ఇది బాగానే ఉన్నా, ఇరువురు నేతలను నమ్ముకున్న ఇంతకాలం వారి వెంట తిరిగిన నాయకుల పరిస్థితి ఏమిటి? మరి.

క్షయ వ్యాధి నిర్మూలన మనందరి బాధ్యత

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పాల్వాన్ కుమార్

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్



జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలన మనందరి బాధ్యత అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పాల్వాన్ కుమార్ అన్నారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్వాన్ కుమార్ మాట్లాడుతూ క్షయ వ్యాధిని త్వరతగతిన గుర్తించడం, వ్యాధి తీవ్రస్థాయిని పెరగకుండా చూడడం, కుటుంబ సభ్యులకు రాకుండా నివారణ చర్యలు చేపట్టడం, టీబి వ్యాధిగ్రస్తులపై ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తిగా నిర్మూలించేంత వరకు వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు. అనంతరం క్షయ నియంత్రణ అధికారిని డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలన కార్య క్రమంలో సాధించిన ప్రగతి గురించి వివరించారు. జిల్లాలో గజ్వేల్, జిల్లా ఆసుపత్రి సిద్దిపేట ,ఆర్విఎం మెడికల్ కాలేజ్, నంగునూర్, చేర్యాల్ , దుబ్బాక, హుస్నాబాద్ బెజ్జంకిలో తెమడ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు డాక్టర్ ఆనంద్, నారాయణరావు, శ్రీకల, టీబీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఏఐ ఆధారిత బోధనతో భాషా నైపుణ్యాభివృద్ధి

నవతెలంగాణ-కొండపాక



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత బోధనతో భాషా నైపుణ్యాలు పెంపొందుతాయని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తి అన్నారు. మండలంలోని తిప్పారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు చేస్తున్న ఏఐ ఆధారిత బోధనలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సీ గ్రేడ్ పిల్లలతో మాట్లాడి వారు నేర్చుకుంటున్నా అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఏఐ ఆధారిత బోధనతో విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి, అవగాహన కలుగుతాయన్నారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తూ విద్యార్థులకు నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు. అలాగే పాఠశాలలో జరుగుతున్న ఎండ్ టెస్ట్‌ను పరిశీలించారు. విద్యార్థులతో చదివిపించారు. అలాగే మేదినిపూర్ ప్రాథమికోన్నత పాఠశాలను ఎంఈఓ సందర్శించి పలు సూచనలు చేశారు. ప్రధానోపాధ్యాయులు రవి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.

ఆశా వర్కర్ల అక్రమ అరెస్టు పట్ల ఖండన

- ప్రజా ప్రభుత్వం అంటే ఇదేనా
- సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య

నవతెలంగాణ-గజ్వేల్



ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆరోగ్యశాఖ కమిషనర్ కార్యాలయంకు తరలివెళుతున్న ఆశా వర్కర్లను అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డిలు అన్నారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వం అనేక రూపాల్లో ఆశా వర్కర్లకు హామీలు ఇచ్చి, వైద్య శాఖ కమిషనర్‌తో జరిగిన చర్చల్లో వివిధ డిమాండ్లు ఒప్పుకోవడం జరిగిందన్నారు. కానీ వాటిని అమలు చేయడం లేదన్నారు. కనీస వేతన ఎస్ఆర్పి ఈఎస్ఐపిఎఫ్ యాప్స్ రూపంలో వేధింపులు అరికట్టడం వంటి హామీలను ఇవ్వడం జరిగిందన్నారు. పలు దఫాలుగా ప్రభుత్వంతో చర్చలు జరిపినా పరిష్కారం కానిపక్షంలో చలో హైదరాబాద్‌కు వెళుతున్న ఆశా వర్కర్లను జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం జరిగిందని, మహిళలని చూడకుండా ఉదయం ఐదు గంటల నుంచి అక్రమంగా అరెస్టులకు పాల్పడం జరిగిందన్నారు. కనీసం పిల్లలకు వంట, గృహ పనులు చేసుకోక ముందే తీసుకెళ్లి పోలీస్ స్టేషన్లో వేయడం జరిగిందన్నారు ప్రజా ప్రభుత్వం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ధర్నాలకు నిరసనలకు అనుమతి ఇస్తామంటూనే ఎందుకు నిర్బంధం చేస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

పీఎం ఫసల్ బీమా యోజనను అమలు చేయాలి

నవతెలంగాణ-గజ్వేల్



గత రెండు రోజులుగా ఈదురు గాలులు వడగండ్ల వానతో నష్టపోయిన గజ్వేల్ పట్టణానికి చెందిన కుక్కల నర్సింలు సర్వేనెంబర్ 75 లోని మొక్కజొన్న పంట పూర్తిగా నేలమట్టమైంది. నష్టపోయిన పంట చేనును ఈ నేపథ్యంలో సిద్దిపేట జిల్లా బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాదాటి జస్వంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఫసల్ బీమా యోజనను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి అన్ని పాలిత రాష్ట్రాలలో అమలవుతున్న ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణలో అమలు చేయకపోవడం వల్ల ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. గతంలో కూడా బీజేపీ పక్షాన గత తెరాస ప్రభుత్వం పైన కూడా ఎన్నోసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయిన రైతులకు నష్టం తప్పడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు యెల్లు రామిరెడ్డి , పిడుచెడు వెంకట్ రెడ్డి కొన్నె రాజిరెడ్డి బండారు మహేష్, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాల మేక ఉమా సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కోదండం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు పాలకొల్లు వెంకటరామ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మార్యంటి ఏగొండ, బీజేపీ నాయకులు కొన్నె రాజశేఖర్ రెడ్డి, దుబ్బకుంట నరేష్ ,బజరంగ్దళ్ అనిల్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

నేత్రదానం గొప్పది

నవతెలంగాణ-గజ్వేల్



నేత్రదానం గొప్పదని లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ సభ్యులు నంగునూరు సత్యనారాయణ, పరమేశ్వర్ చారి అన్నారు. సోమవారం గాడి పల్లి కస్తూరిబాయి అకాల మరణం చెందారు. ఆమెకు సంబంధించిన నేత్రాలను లయన్స్ క్లబ్ స్నేహ ఆఫ్ గజ్వేల్ వారికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్తూరిబాయ్ కళ్ళు ప్రపంచాన్ని ఎప్పటికీ చూస్తుంటాయన్నారు. నేత్రదానంకు ముందుకొచ్చిన కుటుంబ సభ్యులను వారు అభినందించారు.

మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్‌కు మాతృ వియోగం

గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్‌కు మాతృ వియోగం కలిగింది. ఆయన తల్లి కస్తూరిబాయ్ ఆదివారం రాత్రి అకాల మరణం చెందారు. కస్తూరిబాయి మృతి పట్ల పలువురు మహిళలు కన్నీరు పెట్టారు. గజ్వేల్ మండలం వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు కార్యకర్తలు నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

ప్రాజెక్టుల్లో భూములు కోల్పోయిన నిర్వాసితులను ఆదుకుంటాం

- గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ పట్టణంలో ఉన్న మల్లన్న సాగర్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించేందుకు గజ్వేల్‌లో పర్యటన చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌ను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు అంక్షా రెడ్డిల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సిద్దిపేట నుంచి రాజ్ భవన్ వరకు పోరుబాట పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా మల్లన్న సాగర్, కొండ పోచమ్మ రిజర్వాయర్ నిర్వాసితుల సమస్యలను వారు ఆయన దృష్టికి తెచ్చారు. మల్లన్న సాగర్ నిర్వాసితులతో పాటు గజ్వేల్ నియోజకవర్గ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకునేందుకు ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేస్తామని స్థానిక నేతలకు సీఎం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, రాష్ట్ర కాంగ్రెస్ కార్యనిర్వాహక కార్యదర్శి సాజిద్ బేగ్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, మాజీ జెడ్పిటిసి ప్రభుదాస్ గౌడ్, మాజీ ఎంపీపీలు లక్ష్మారెడ్డి, మోహన్, సలీం, ఆయా మండలాల బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, లింగారావు, రవీందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, తమ్మలి శ్రీనివాస్, కిష్టా గౌడ్, నాయకులు వెంకట్ నర్సింహరెడ్డి, అట్ల భాస్కర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, పల్లెర్ల రవీందర్ గుప్త, సుకే%శీ%దర్ రెడ్డి, సుల్తాన్, తిరుమల్ రెడ్డి, మాధవరావు, రమేష్ గౌడ్, సారిక శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంటలను ఎమ్మెల్యే పరిశీలించే పాపాన పోలేదు..!

- దెబ్బతిన్న పంటల పరిశీలనలో మాజీ ఎమ్మెల్యే రసమయి

నవతెలంగాణ-బెజ్జంకి



ఈదురు గాలులు, వడగండ్లతో ఆకాలంగా కురిసిన వర్షం కన్నీళ్లు మిగిల్చి అన్నదాతలను సంక్షోభంలోకి నెట్టిందని, రైతు సంక్షేమమే లక్ష్యమని చెబుతున్న ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే దెబ్బతిన్న పంటలను పరిశీలించిన పాపాన పోలేదని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆరోపించారు. మండల కేంద్రంతో పాటు రాంసాగర్ గ్రామాల్లో ఆకాల వర్షం వల్ల దెబ్బతిన్న పంటలను సోమవారం రసమయి బాలకిషన్ పరిశీలించారు. వరి, మొక్కజొన్న, మామిడి పంటలు దెబ్బతిన్నాయని, పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే పరిహారమందజేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతులకు అందజేస్తామన్న బోనస్ బోగసంటూ మండిపడ్డారు. అనంతరం బేగంపేట బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు మామిడాల లక్ష్మన్ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండల బీఆర్ఎస్, అయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఢిల్లీకి బయలుదేరిన యూఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు

నవతెలంగాణ- సిద్దిపేట/గజ్వేల్



కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన యూనివర్సిటీ గైడ్లెన్స్ (యూజిసి)కి వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించనున్న కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా యుఎస్ఎఫ్ఐ నాయకులు బయలుదేరారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుడికందుల రవి, చంద్లాపురం మధులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యను ప్రైవేటీకరణ చేసే కుట్ర జరుగుతుందని దీనిని తిప్పి కొట్టే దిశగా విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను కేంద్రీకరణ దిశగా తీసుకువెళ్లే ప్రయత్నం జరుగుతుందని, దేశవ్యాప్తంగా నూతన విద్యా విధానంలో భాగంగా తీసుకొస్తున్న ప్రతిపాదనలు ప్రాథమిక సూత్రాలను ఉల్లంగించటమేనని, దేశవ్యాప్తంగా యూనివర్సిటీలలో వైస్ ఛాన్సలర్ నియామకాన్ని కేంద్రీకరించే దిశగా చేసే నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఇది రాజ్యాంగం రాష్ట్రాలకు కల్పించిన హక్కులను కాలరాయటమేనన్నారు. రాజ్యాంగ హక్కులను హరించే దిశగా యూనివర్సిటీలను కాషాయీకరణ వైపు తీసుకెళ్లడమేనన్నారు. వీటన్నిటిని వ్యతిరేకిస్తే కేంద్ర ప్రభుత్వం వైఖరికి తీసుకురావాలని చూస్తున్న విధానాలకు వ్యతిరేకంగా మార్చి 27న ఛలో ఢిల్లీ కార్యక్రమానికి కేంద్ర కమిటీ పిలుపునిచ్చిందన్నారు. మార్చి 27న జరగబోయే ఢిల్లీ కార్యక్రమానికి యుఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా నాయకులు శేఖర్, ప్రవీణ్, కర్ణాకర్, వికాస్ తదితరులతో కలిసి బయలుదేరారు.

చాంద్‌ఖాన్ మక్తలో గోటి తలంబ్రాల దీక్ష

నవతెలంగాణ-వర్గల్



శ్రీరామనవమి నాడు కన్నుల పండుగగా జరిగే భద్రాచల రామయ్య కల్యాణానికి రాష్ట్రం నుండి 250 కిలోల గోటి తలంబ్రాలు అందించాలనే సంకల్ప దీక్షతో గ్రామ, గ్రామాన శ్రీకారం చుట్టింది గజ్వేల్‌లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ. అందులో భాగంగా సోమవారం వర్గల్ మండల్ చాంద్ ఖాన్ మక్త గ్రామంలో భక్తులు గోటితో వడ్లను ఓలిచి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు అందజేశారు. వారిచే రామనామ స్మరణ చేయించి రామనామం గురించి, భద్రాచల గోటి తలంబ్రాల పవిత్రత గురించి అందరికీ తెలియజేశారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ రెండోసారి మా గ్రామానికి తలంబ్రాలు రావడం ఆనందంగా ఉందని ప్రతి సంవత్సరం ఇలాంటి అవకాశం కల్పించాలని భక్తులు రామకోటి రామరాజును కోరారు. మేము భద్రాచలం వెళ్లలేక పోయినా కూడా మేము చేతులతో ఓలిచిన ఈ గోటి తలంబ్రాలు వెళ్లడం ఆనందంగా ఉందని భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

మహాత్మ జ్యోతిబాపులే గురుకులంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-వర్గల్



మండలకేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే మహిళ గురుకులంలో ఉచిత వైద్య శిబిరాన్ని హంస హెూమియో సేవ సంస్థ, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సంయుక్తంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో భాగంగా మైగ్రేయిన్ నొప్పితో బాధపడుతున్న విద్యార్థులకు చికిత్సను అందజేసి, పాటించాల్సిన ఆరోగ్య సూత్రాలు విద్యార్థులకు తెలిపారు. మైగ్రేయిన్ తల నొప్పి అనేది ఒత్తిడి వలన శరీరానికి సరిపడ మోతాదులో నీటిని తీసుకోకపోవడం వలన వస్తుందన్నారు. మైగ్రేయిన్ తలనొప్పి నివారణకు సరైన ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ.. యోగ, ధ్యానం, చేయడం వలన తొందరగా తగ్గుతుందని వైద్య సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ భాస్కర్ రావు, వైస్ ప్రిన్సిపల్ గోవింద రావు, హెల్త్ సూపర్వైజర్ ఉమా రాణి, అసిస్టెంట్ నర్స్ సౌజన్య, ఎన్ ఎస్ ఎస్ విభాగాధిపతులు భాగ్యలక్ష్మి, రాధ రాణి, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

తమ వార్డులో సీసీ రోడ్డు వేయాలి

- ఎండలో నిరసన తెలిపిన మహిళలు

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలోని ఏడవ వార్డుకు చెందిన కుటుంబాలు తమ వార్డులో సీసీ రోడ్డు వేయాలని సోమవారం పలువురు మహిళలు ఎండలో నిల్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ వార్డుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్ఆర్ఈజిఏ నిధులతో సీసీ రోడ్డు నిర్మించాలని గ్రామపంచాయతీలో గత రెండు సంవత్సరాల క్రితమే తీర్మానం చేశారని, ప్రస్తుతం గ్రామానికి కూడా సీసీ రోడ్లుమంజూరు కాగా తమ వార్డుకు మంజూరైన రోడ్డును వేరే వార్డుకు తరలించుకొని పోయి వేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఎన్నికల్లో తమ వార్డు యువకులు కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో పాల్గొని వారి కుటుంబాలకు చెందిన అందరితో ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేయించారన్నారు. కాని ఇప్పుడు ఇలా తమ వార్డు అభివృద్ధి జరగకుండా కొందరు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా గ్రామంలో రెండు వైపులా జనాభా ఉన్న కుటుంబాల వార్డులలో సీసీ రోడ్లను వేయించాలని, ఈ విషయంపై మండల నాయకులు పునరాలోచించి వార్డులో సీసీ రోడ్డును వేయాలని డిమాండ్ చేశారు. లేదంటే భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరఫున ఎవరు ప్రచారానికి వచ్చినా తమ వార్డుకు రాకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో పండుగ పరుశరాములు, వడ్లూరి కనకచారి, కర్ణ కంటి లత, వడ్లూరి భాగ్యమ్మ, పండుగ పద్మ, యాడారం మధురమ్మ, వడ్లూరి భావన, దారోజు రజిత, యాడారం దేవేంద్ర, కందోజు లక్ష్మి, వడ్లూరి రాజమణి తదితరులు పాల్గొన్నారు.

తప్పిన పెనుప్రమాదం

పొలంలోకి దూసుకెళ్లిన హైర్ విత్ ఆర్టీసీ బస్
బస్సులో ప్రయాణిస్తున్న సుమారు 42 మంది సురక్షితం
ఘటన స్థలాన్ని పరిశీలించిన డిపో మేనేజరు



నవతెలంగాణ-బెజ్జంకి

కరీంనగర్ నుంచి మండల కేంద్రం వైపు వెళ్తున్న హైర్ విత్ ఆర్టీసీ బస్సు పొలంలోకి దూసుకెళ్లడంతో పెను ప్రమాదం తప్పింది. సోమవారం సుమారు 42 మంది ప్రయాణికులతో మండల కేంద్రానికి వెళ్తున్న హైర్ విత్ ఆర్టీసీ బస్సు మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామ శివారులోని కల్వర్టు వద్ద రోడ్డు క్రిందకు దూసుకెళ్లింది. ఆకస్మత్తుగా చోటుచేసుకున్న సంఘటనలో ప్రయాణికులు సురక్షితంగా బయటపడి ఊపిరి పిల్చుకున్నారు. బస్సు స్టీరింగ్ నుంచి ముందు చక్రాలకు అనుసంధానమైన బోల్ట్ ఊడిపోవడంతో ఆకస్మాత్తుగా పొలంలోకి దూసుకెళ్లిందని హైర్ విత్ ఆర్టీసీ డ్రైవర్ తెలిపారు. కరీంనగర్ ఒకటవ ఆర్టీసీ డిపో మేనేజర్ విజయ మాదురి సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. సంఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేపడుతామని డిపో మేనేజర్ విజయ మాదురి తెలిపారు.

వీవోఏల సమస్యల పరిష్కారం కొరకై వినతి పత్రం

-సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్



కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి జయదేవ్ ఆర్యకి తెలంగాణ ఐకెపి వివోల ఉద్యోగుల సంఘం(సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్, జిల్లా వీవోఏల సంఘం జిల్లా ఇంచార్జి తలపాక కిష్టయ్య, మిడిదొడ్డి మహేష్, జిల్లా నాయకులు డి శంకర్, కే పద్మ, మహాలక్ష్మి, రజిత కలసి పలు సమస్యలను పరిష్కరించాలని, అదేవిధంగా రేపు 25న చలో హైదరాబాద్ కార్యక్రమం కొరకు కలసి వినతి పత్రం అంతజేశారు.

చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

-మున్సిపల్ కమిషనర్ నాగేందర్

నవతెలంగాణ-చేర్యాల



దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందయమని చేర్యాల మున్సిపల్ కమిషనర్ ఎస్.నాగేందర్ అన్నారు. పట్టణ కేంద్రంలోని అంగడి బజారులో సోమవారం మాజీ మంత్రి నిమ్మ రాజారెడ్డి-రమాదేవి జ్ఞాపకార్థం ఆయన మనవడు నిమ్మ నిఖిల్ రెడ్డి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా కమిషనర్ నాగేందర్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి-అనిత కుమారుడు నిమ్మ నిఖిల్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగేందర్ మాట్లాడుతూ.. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఉత్తమ సేవా అవార్డు అందుకున్న బాల్ లక్ష్మి

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన చెప్యాల బాల్ లక్ష్మి రాజగోపాల్‌పేట పీహెచ్‌సీ సబ్ సెంటర్ వెల్కటూర్‌లో సెకండ్ ఏఎన్ఎంగా పనిచేస్తుంది .వరల్డ్ టీబీ డే సందర్భంగా టీబీ పేషెంట్లకు టైం టు టైం మందులు అందిస్తూ ఉత్తమ సేవలు చేసిన సందర్భంగా సిద్దిపేట డివిజన్ స్థాయిలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ పల్వాన్ కుమార్ ఉత్తమ సేవా అవార్డును బాల్ లక్ష్మికి అందజేశారు

మహిళ రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు

నవతెలంగాణ-వర్గల్



వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా ఎస్ఎంఏఎం పథకం (సబ్ మిషన్ అన్ అగ్రికల్చర్ మెకానైజాషన్) ద్వార 50 శాతం రాయితీతో వ్యవసాయ పనిముట్లను మహిళకు అందించనున్నట్లు మండల వ్యవసాయ అధికారిణి శేష శయన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాయితీ పొందే వారు మహిళ రైతులై ఉండాలని అన్నారు. మహిళ రైతులు తమ పాసు పుస్తకం, రేషన్ కార్డు, సంబంధిత పత్రాలు జతచేసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన మహిళ రైతులు సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

వివాహిత అదృశ్యంపై కేసు నమోదు

నవతెలంగాణ-కొండపాక



వివాహిత మహిళ అదృశ్యమైన సంఘటనలో సోమవారం కేసు నమోదు చేసుకున్నట్టు కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలం కొర్లకుంట గ్రామానికి చెందిన కాలువ రాజేష్ అనే వ్యక్తి భార్య లైలాతో కుకునూరుపల్లిలోని ఒక హొటల్లో పని చేస్తూ ఉన్నారు. తన భార్య లైలా ఫిబ్రవరి 28న తాను వాష్ రూమ్ నుంచి బయటకు వచ్చేసరికి కనబడలేదు. అప్పటినుంచి ఇప్పటివరకు ఎంత వెతికినప్పటికీ ఇప్పటివరకు ఆచూకీ లభించలేదు. ఇంటి నుంచి పోయే సమయంలో పంజాబీ డ్రెస్ లో ఉందని రాజేష్ ఫిర్యాదులో పేర్కొన్నాడు. కనకం సుమన్ పై అనుమానం ఉందని ఫిర్యాదులో తెలిపాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

డీసీసీబీ చైర్మన్‌ను పరామర్శించిన మైనంపల్లి

నవతెలంగాణ కొండపాక



డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి తండ్రి రాంరెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. కొండపాకలో సోమవారం దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు దేవేందర్ రెడ్డిని పరామర్శించారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.

30 ఏళ్ల పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

నవతెలంగాణ-మర్కుక్



అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ ఏకగ్రీవంగా ఆమోదం పొందిన సందర్భంగా మండలంలోని దామరకుంట గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధానకార్యదర్శి బక్కల శరత్ బాబు ఆధ్వర్యంలో శనివారం రాత్రి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గ చిత్రపటానికి పలాభిషేకం చేసి , స్వీట్లు పంచుకుని విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మర్కుక్ మండల అధ్యక్షులు మొండి రమేష్ మాదిగ, ఉపాధ్యక్షులు మరిగళ్ల ప్రసాద్ మాదిగ, దామరకుంట గ్రామకమిటీ సభ్యులు నరేష్, వినోద్, ప్రేమ్, భాను, కర్ణాకర్, అశోక్, అనిల్, గణేష్, యాదగిరి, రమేష్, వాసు,మహేష్, ప్రకాష్, తదితరులున్నారు

ఉత్తమ ఆశాగా ఎంపికైన పద్మ

నవతెలంగాణ-కోహెడ



ఉత్తమ ఆశాగా మండల కేంద్రానికి చెందిన మొగురం పద్మ ఎంపికైనట్లు టీబీ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ శివకుమార్ తెలిపా రు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా వైద్యాధికారి పల్విన్‌కుమార్ చేతుల మీదుగా అవార్డును అందు కున్నట్లు తెలిపారు. అలాగే టీబీ రోగులను గుర్తించడంలో జిల్లాకు చెందిన ఐదుగురు ఆశాలను ఉత్తమ ఆశా కార్యకర్తలుగా ఎంపిక చేశారన్నారు. రానున్న రోజులలో ప్రజలకు మరిన్ని సేవలందించి మంచిపేరు సంపాదించాలని పలువురు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

నవతెలంగాణ-దుబ్బాక



అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు మృతి చెందిన ఘటన దుబ్బాక పట్టణ శివారులో ఆదివారం రాత్రి జరిగింది. ఎస్ఐ వీ.గంగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దుబ్బాక మండలం ఆరెపల్లికి చెందిన మంచె నర్సింలు భార్య జమున, కుమారుడు అఖిల్ (27) తో కలిసి దుబ్బాకలో నివాసం ఉంటున్నాడు. బైక్ మెకానిక్‌గా పని చేస్తున్న అఖిల్ ఆదివారం మండల పరిధిలోని పెద్దగుండవెల్లి ఎల్లమ్మ దేవాలయం వద్ద జరిగిన ఓ ఫంక్షన్ కు హాజరై, తన మిత్రుడైన అక్బర్ పేట భూంపల్లి మండలం చౌదర్ పల్లికి చెందిన వల్లెపు సంతోష్‌తో కలిసి దుబ్బాక పట్టణ శివారులోని ఎల్లమ్మ గుడి వద్ద రాత్రి వరకు మద్యం తాగారు. ఈ క్రమంలో సంతోష్ తన మిత్రుడైన అఖిల్‌కు చెందిన బైకు,సెల్ ఫోన్‌లను తీసుకొని ఇంటికి వెళ్ళాడు. సోమవారం ఉదయం అఖిల్ శవమై పడి ఉండడం చూసిన స్థానికులు.. కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దుబ్బాకలోని ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రికి తరలించారు.తన కొడుకు అఖిల్ మృతికి స్నేహితుడు సంతోషే కారణమని అనుమానించి.. మృతుడి తండ్రి నర్సింలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్టు







నవతెలంగాణ-రాయపోల్

రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడికి వెళ్తున్న ఆశా కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేయడాన్ని ఆ యూనియన్ రాయపోల్, దౌల్తాబాద్ మండలాల అధ్యక్షులు సుజాత, బాలమణిలు తీవ్రంగా ఖండించారు. సోమవారం కమిషనర్ కార్యాలయం ముట్టడిని అడ్డుకోవడానికి ఆశా కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేసి రాయపోల్ పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం నిర్వహిస్తున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రూ.18 వేల కనీసవేతనం చెల్లించేలా నిధులు మంజూరు చేయాలన్నారు. అర్హతలను బట్టి పదోన్నతి కల్పించాలని అలాగే పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కనీసం నిరసన వ్యక్తం చేసే హక్కును కూడా కాలరాస్తూ ముందస్తు అరెస్టు చేయడం సరికాదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం శ్రమకు తగ్గ వేతనం కల్పించాలని, పని ఒత్తిడి తగ్గించాలని పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు భాగ్యలక్ష్మి, రజిత, నవిత, లక్ష్మి, యాదమ్మ, వివిధ గ్రామాల ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆశా కార్యకర్తలు డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హైదరాబాదులోని వైద్య ఆరోగ్యశాఖ కమిషనరేట్ వద్ద జరిగే ధర్నాకు వెళ్తున్న ఆశా కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించకుండా ఆశా కార్యకర్తలు అక్రమంగా అరెస్టు చేయడం సరికాదన్నారు. ఆశాలను అరెస్టులు చేసి ఉద్యమాన్ని ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్.శారద, వడ్డే వినోద, కే.యాదమ్మ, జే.పద్మ, పుష్పలత, జె.భాగ్యలక్ష్మి, తదితరులున్నారు.

నవతెలంగాణ-కోహెడ: ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడికి రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం ఆశా కార్యకర్తలను పోలిసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కనీస వేతనాలు, సామాజిక భద్రత, పెన్షన్ చెల్లించడంలో ప్రభుత్వం అలసత్వం వహిస్తుందన్నారు. కరోనాలాంటి విపత్కర పరిస్థితులలో వెనకడుగు వేయకుండా సేవలందించా మన్నారు. వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టలకు పాల్పడితే రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు కొంకటి అశ్విని, వెల్దండి కవిత, మొగురం పద్మ, పొన్నాల పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల పనులు ప్రారంభం





నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని రాంపురం జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కృషితో రూ.4 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు పనులను సోమవారం మాజీ సర్పంచ్ దినేష్ తివారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శవల్ల కిష్టయ్య, బండారి శ్రీశైలం, దొడ్డి వెంకటయ్య, రాజయ్య సిద్దయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో ఎంపీ మాధవనేని రఘునందన్ రావు సహకారంతో ఎంజీఎన్ ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన రూ.10 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణం పనులను సోమవా రం మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు ముది రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుబ తూ.. రాబోయే రోజుల్లో ఎంపీ నిధుల నుంచి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తా మని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్య క్షుడు చిక్కుడు చంద్రం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్స్ మానుకోవాలి

- సీపీ. డాక్టర్ బి. అనురాధ



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

యువత ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్స్ మానుకోవాలని, బెట్టింగ్‌లకు పాల్పడితే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ. డాక్టర్ బి. అనురాధ అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం నడుస్తున్న ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ బెట్టింగ్స్ వల్ల యువత ఆర్థికంగా దెబ్బతిని చివరికి ఆత్మహత్య చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, కుటుంబాలు రోడ్డున పడతాయని తెలిపారు. యువత ఆలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఆన్లైన్ బెట్టింగ్‌పై ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రవర్తన నిఘా ఏర్పాటు చేయాలని పిల్లలు ప్రతి రోజూ వారు చేస్తున్న పనుల గురించి ఆరా తీయాలని సూచించారు. క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, బెట్టింగ్ యాప్స్ పట్ల, అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా నిర్వహించినా, కార్యక్రమాలకు పాల్పడినా వెంటనే డయల్ 100 లేదా, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలన్నారు.

మత్తు పదార్థాల రహిత జిల్లాకు సహకరించాలి

గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాగా సిద్దిపేటను మార్చేందుకి ప్రతి ఒక్కరూ సహకరించాలని సీపీ. డాక్టర్ బి.అనురాధ అన్నారు. సోమవారం తెలంగాణ నార్కోటిక్ డ్రగ్ యాంటీ నార్కోటిక్ సోల్జర్‌గా ఎంపికై శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన మంద జనార్దన్, వడ్ల శ్రీనివాస్‌లు సీపీని కలవగా, ఆమె వారిని అభినందించి స్కూల్, కాలేజీలలో, ఇతర మాస్ ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలలో పోలీసులతో కలిసి పాల్గొనాలని సూచించారు.

వీఓఏలతో వెట్టి చాకిరి

- అమలుకు నోచుకోని కనీస వేతనం

నవతెలంగాణ-మిరుదొడ్డి

గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే మహిళా సంఘాలు ఎంతగానో దోదపడుతున్నాయి. గ్రామాల్లో మహిళలు చేయి చేయి కలిపి రూపాయి రూపాయి పొదుపు చేసి మహిళలు వారి కుటుంబ పోషణ కోసం ఎంతగానో దోదపడుతూ ఉన్నాయి. నేడు బ్యాంకు ద్వారా రుణ పొందాలంటే ఎన్నో రకాల నిబంధనలు వేస్తూ ఉంటారు. అదేవిధంగా మహిళా సంఘాల రుణం పొందడానికి సంఘం ఏకమైతే సరిపోతుంది. గతంలో టీడీపీ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు సమయంలో డ్వాక్రా మహిళా సంఘాలు అని పేరు పెట్టి మహిళా సంఘాలను బలోపేతం చేశారు. మహిళా సంఘాలను బలోపేతం చేయడానికి గ్రామానికి ఒక సిఏ అనగా వీఓఏను గ్రామ సంఘం ద్వారా నియమించుకుంటారు. నేడు ఆ గ్రామ సంఘాలను నిర్వహిస్తున్న మహిళలకు కనీస వేతనం ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. గతంలో వైఎస్ఆర్ హయంలో రూ.1500లను ఇచ్చి వారికి చేతులు దులుపేసుకున్నారు. 25 ఏండ్ల నుంచి గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న వీవోఏలకు ప్రభుత్వం కనీస వేతనాలు ఇవ్వకుండా వారితో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారు. టీడీపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలో పాలన చేసిన నేటికి వివో ఏలకు కనీసం ఉద్యోగ భద్రత కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఏళ్ల తరబడి మహిళా సంఘాల ద్వారా పనిచేస్తూ మహిళల ఆర్థిక అభివృద్ధి చెందుతున్న, వారికి వేతనాలు ఇవ్వడం లేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత వివోఏలకు 3900 నుంచి ఐదువేల వేతనాన్ని పెంచారు. నేడు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేయడానికి వివో ఏలు చేస్తున్న ఇబ్బందులు ఎవరు పట్టించుకోవడం లేదు. కానీ నేడు వారితో వేతనాలు ఇవ్వకుండా పనులు చేయించుకుంటున్నారు. నిత్యవసర ధరలో కనుగుణంగా వేతనాన్ని ఇవ్వాలని వివోఏలు తెలుపుతున్నారు.

వీవోఏలకు కనీస వేతనం రూ.20వేలు అందించాలి

-ఈనెల 25న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి
-వీవోఏలా రాష్ట్ర నాయకురాలు యమునా



వీవోఏలకు కనీస వేతనం రూ.20వేలు అందించాలని, ఇచ్చిన హామీలను అమలు పరచడంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యం తగదని ఈనెల 25న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపడుతున్నామని, దీనిని జయప్రదం చేయాలని వీవోఏల రాష్ట్ర నాయకులు యమునా, స్వప్న ,శోభలు అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండల సమైక్య కార్యాలయంలో ఏపీఎం డాకయ్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో పనిచేస్తున్న వీవోఏలకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించడం లేదని మండిపడ్డారు. ఆన్లైన్ విధానాన్ని నిర్వహించడానికి లాప్టాప్‌లు , మొబైల్లు అందించాలన్నారు. వీవోఏలకు ప్రభుత్వం ఉచితంగా ప్రమాద బీమా తోపాటు కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, లక్ష్మి కనకయ్య, మైపాల్, కవిత, లావణ్య, లక్ష్మి తోపాటు మండలంలోని వివిధ గ్రామాల వివోఏలు పాల్గొన్నారు.

గ్రేడింగ్ విధానాన్ని తొలగించాలి

గ్రేడింగ్ విధానాన్ని తొలగించాలి. ప్రతిరోజు బ్యాంకు శ్రీనిధి రుణాల పేరుతో వివోఏలు ప్రతిరోజు ఇబ్బంది పాలవుతు న్నారు. రాజకీయ నాయకుల ఒత్తిడితో మానసిక ఒత్తిడికి గురవుతు న్నారు. ప్రభుత్వం వారికి ఉద్యోగ భద్రత కల్పించి మొబైల్, లాప్టాప్ లు అందించాలి.

-వీవోఏల జిల్లా అధ్యక్షుడు తలపాక కిష్టయ్య

పని భారం తగ్గించాలి



గ్రామాల్లో సంగాల నిర్వహణకు చేస్తున్న వీవోఏలకు ఆన్లైన్ విధానాన్ని తగ్గించి వారికి పని భారం తగ్గించాలి. రాష్ట్ర ప్రభుత్వం వీవోఏలతో వెట్టిచాకిరి చేయించు కుంటూ వారికి వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వ నిర్లక్ష్యం వహిస్తుంది. వారికి పని భారం తగ్గించి, నిత్యవసర ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.20 వేల ఇవ్వాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి.

-సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి

మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

నవతెలంగాణ-తొగుట

అసెంబ్లీ సమావేశాల్లో మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్, సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నర్సింలు యాదవ్ అన్నారు. సోమవారం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను హైదరాబాదులోని బంజర హిల్స్ కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడు తూ.. ఈ అసెంబ్లీ సమావేశాల్లో సర్పంచుల పెండింగ్ బిల్లుల మీద ప్రభుత్వం ఎస్ఎఫ్సి స్టేట్ ఫైనాన్స్ నుంచి నిధులు విడుదల చేయాలని కోరారు. స్పష్ట మైన ప్రకటన చేయాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాం పాక నాగయ్య, ఉపాధ్యక్షుడు మల్లయ్య, సహాయ కార్యదర్శిలు, తదితరులు పాల్గొన్నారు.



25వేల మొక్కల్ని పెంచడమే లక్ష్యం

-కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-దుబ్బాక



స్వయం సహాక మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం మహిళా సంఘాలచే నర్సరీల నిర్వహణ చేపట్టడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. అందులో భాగంగానే నర్సరీ ద్వారా పెంచే మొక్కలను రూ.పదికి ఒకటి చొప్పున తామే కొనుగోలు చేసి మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డుకు 5 వేల చొప్పున అన్ని వార్డుల్లో కలిపి 25 వేల మొక్కల్ని నాటేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. సోమవారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్ 2,3 వార్డుల్లో మహిళా సంఘాలచే పెంచుతున్న నర్సరీలను కమిషనర్ పరిశీలించి పలు సూచనలు చేశారు.ఆయన వెంట మెప్మా సీఓ రేణుక,ఆర్పీ లు, వర్క్ ఇన్ స్పెక్టర్ బుస్స ప్రవీణ్, పలువురున్నారు.

సన్న బియ్యంను పరిశీలించిన రేషన్ డీలర్లు

నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పంపిణీ వ్యవస్థ సన్నబియ్యన్ని నియోజకవర్గ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి అజీజ్, చెక్కల రమేష్‌లు పరిశీలించారు. సోమవారం గజ్వేల్ ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద నియోజకవర్గ మండల అధ్యక్షులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ షాపుల్లో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం తూకాన్ని పరిశీలించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం సన్న బియ్యం పథకాన్ని చేపట్టడం సంతోషకరమన్నారు. బియ్యం గోదాముల్లో షాపులకు వస్తున్న బియ్యం సంచులను వేయింగ్ మిషన్‌పై వేసి పరిశీలించామన్నారు. ఎలాంటి అవకతవకలు లేకుండా రేషన్ షాపుల్లో ప్రజా పంపిణీ చేసేందుకు ఈపాస్ మెషిన్‌ని అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ నాయకులు వజీర్ ఖాన్, చంద్రయ్య, బాలనర్సయ్య, భాస్కర్ రెడ్డి, షరీఫ్, రాజు, నర్సింలు, కృష్ణమూర్తి, వెంకటేశం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



మజీద్‌పల్లిలో నూతన కాంగ్రెస్ కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-వర్గల్

మండలంలోని మజీద్ పల్లి గ్రామంలో డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ఆదేశాల మేరకు నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. గ్రామా అధ్యక్షుడిగా లింగ చెన్నయ్య, ఉప అధ్యక్షులుగా బబ్బూరి రంగాగౌడ్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ.. మా పై నమ్మకం ఉంచి మాకు ఈ అవకాశాన్ని కల్పించిన పార్టీ పెద్దల ఆదేశాల మేరకు పార్టీ విస్తరణకు పనిచేస్తామన్నారు. తమకు సహకరించిన గ్రామా కాంగ్రెస్ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీద్ పల్లి గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు పలువురు సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద వధువుకు పుస్తెమెట్టెలు అందజేత

నవతెలంగాణ-తొగుట



నిరుపేద వధువుకు పుస్తెమెట్టెలు అందజేశామని మాజీ ఎంపీటీసీ వేల్పుల స్వామీ ముదిరాజ్ తెలిపారు. సోమవారం మండలంలోని ఎల్లారెడ్డి పేట గ్రామానికి చెందిన అంబిగళ్ళ శ్యామల-గజేందర్ దంపతుల కూతురు రుచిత వివాహానికి హాజ రై పుస్తెమెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు బీంరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బుర్ర ఎల్లా గౌడ్, కిషన్, రాము తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గిరి లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహెూత్సవ వేడుకలు



-ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లిలో వెలసిన స్వయంభూ శ్రీగిరి లక్ష్మి నరసింహ స్వామి కల్యాణ మహెూత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మహెూత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎఫ్ డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఒకే రేఖపైన వెలసిన మూడు దేవాలయాలు అయినా యాదగిరి, నాచాగిరి, శ్రీగిరి క్షేత్రాలన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మెన్ ఎన్‌సి రాజమౌళి, గ్రామ మాజీ సర్పంచ్ చెరుకు చంద్రమోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రేజింతల్ పాఠశాలలో పర్యావరణ దినోత్సవం

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండలంలోని రేజింతల్ ప్రాథ మిక ప్రభుత్వ పాఠశాలలో పర్యావరణ దినోత్సవాన్ని హెచ్‌ఎం సఫియా సుల్తానా అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన, చెట్లు నాటడం, వాతావరణ కాలుష్యానికి సంబం ధించిన అంశాలపై విద్యార్థులు నాటికలు ప్రదర్శించారు. విద్యార్థులు చేపట్టిన వివిధ సన్నివేశాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం హెచ్‌ఎం మా ట్లాడుతూ.. చెట్లు పెంచడం వల్ల.. కాలుష్యాన్ని నివారించొచ్చు అన్నారు. ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి.. వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ రామేశ్వరి, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-మనూర్



మండలంలోని బాధల్‌గావ్ గ్రామంలో సీసీరోడ్డు పనులను యువనేత సాగర్ షెట్కార్ సోమ వారం ప్రారంభించారు. ఎన్ఆర్ ఈజీయస్ ద్వారా ఎంపీ సురేష్ శెట్కార్ నిధులు మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు సుభాష్ పాటిల్, నాయకులు లింగం పటేల్, విజయ్ కుమార్, పవన్, సంతోష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏఐబిఈ ఫలితాల్లో మండల వాసి ప్రతిభ

నవతెలంగాణ-మునిపల్లి

ఇటీవల విడుదలైన ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్ ఫలితాల్లో సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కల్లపల్లి బేలూరు గ్రామ నివాసి తలారి సురేష్ ప్రతిభ కనబరిచారు.నిజం కళాశాలలో డిగ్రీ, ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ విద్యను అభ్యసించారు. కాగా డిసెంబర్‌లో నిర్వహించిన ఎఐబిఈ ఫలితాలు నిన్న విడు దలైంది. ఈ సందర్భంగా సామాజిక వేత్తలు,రాజకీయ ప్రముఖులు, వివిధ సం ఘాల నాయకులు, న్యాయవాది సురేష్ తలారిని అభినందించారు. గతేడాది డిసెంబర్ నెలలో గ్రాడ్యుయేషన్ పట్టాను తీసుకుని తెలంగాణ హైకోర్టు బార్ కౌన్సిల్‌లో ఎన్రోల్మెంట్ చేసుకొని న్యాయవాదిగా ప్రాక్టీస్ మొదలుపెట్టారు. ఈ ఫలి తాలతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక మొదలగు రాష్ట్రాలలోనే కాకుండా ఆల్ ఇండియామొత్తం అన్ని న్యాయవాదిగా కొనసాగే అవకాశాన్ని పొందారు.

జీవితాలను నాశనం చేసుకోవొద్దు

-హుస్నాబాద్ఎస్ఐ తోట మహేష్
-హుస్నాబాద్‌లో నార్కోటిక్ డాగ్స్‌తో రాత్రి తనిఖీలు

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్



యువత తాత్కాలిక ఆనందం కోసం జీవితాలు నాశనం చేసుకోవద్దని హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్ అన్నారు. సోమవారం రాత్రి హుస్నాబాద్ హుస్నాబాద్ పట్టణంలోని కిరాణా షాపులు, బేకరీల్లో టీకొట్టులు, పాన్ డబ్బాలు, తదితర అనుమానాస్పద ప్రదేశాల్లో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల కోసం నార్కోటిక్ డాగ్స్‌తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ.. గంజాయి ఇతర మత్తుపదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు, గంజాయి రహిత జిల్లా కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మత్తుపదార్థాల కలిగి ఉన్న, అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్,1908 లేదా హుస్నాబాద్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్ సిబ్బంది పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవ అవగాహన



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని రోగులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ శివకుమార్ మాట్లాడుతూ జ్వరం రావడం, తేమడతో కూడిన దగ్గు, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం లాంటి లక్షణాలు అనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులలో సంప్రదించాలన్నారు. టీబీ నిర్ధారణ ఐనట్లయితే రోగికి ఆరు నెలల మందులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని అలాగే నెలకు వెయ్యి రూపాయల చొప్పున చెల్లిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయూష్ డాక్టర్ కిరణ్‌మయి, సూపర్‌వైజర్‌లు వెంకటేశ్వర్లు, సుభద్ర, ఏఎన్ఎం మంజుల, ఆశా కార్యకర్తలు అశ్విని, పద్మ, కవిత, తదితరులు పాల్గొన్నారు.

27న దౌల్తాబాద్ తైబజార్ వేలం పాట

నవతెలంగాణ-దౌల్తాబాద్



దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఈ నెల 27వ తేదిన ఉదయం 11:30 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో తైబజార్ వేలం పాట నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ తెలిపారు. మండల పంచాయతీ అధికారి సయ్యద్ గఫుర్ ఖాద్రి ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు తెలిపారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో నిర్వహించే పశువుల సంత, తై బజారు బహిరంగ వేలం పాట వేయబడుతుందన్నారు. వేలంపాటలో పాల్గొనేవారు గ్రామపంచాయతీకి ఏ విధమైన బకాయిలు ఉండరాదని, వారి కుటుంబ సభ్యులు కూడా ఎలాంటి బకాయిలు ఉండరాదు. అలాగే వేలంపాట నిర్వహించే రోజు ఉదయం తైబజార్, అంగడి బజార్‌లకు రూ. 10 వేలు చొప్పున డిపాజిట్ చేయాలన్నారు. అలాగే వేలంపాట ఆసక్తి కలవారు వేలంపాటలో పాల్గొనవచ్చన్నారు.

ఆరోగ్య సంరక్షణపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-గజ్వేల్

ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల గజ్వేల్ నందు ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఎన్ఎస్-ఎస్ యూనిట్-2 విభాగం వారు సోమవా రం" ఆరోగ్య సంరక్షణ ప్రథమ చికిత్స" అను అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ఏ నరేష్ బాబు, డాక్టర్ ఎం శ్రీధర్ డాక్టర్, సునీత్ కుమార్, డాక్టర్ సమీక్ష లు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ..విద్యార్థి దశలో బిపి, షుగ ర్, హార్ట్ ఎటాక్ ఎందుకు, ఎలా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. పౌష్టికాహారాన్ని తీసుకొని రక్తహీనతకులోను కాకుండా చూసుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత, రహదారులపై ప్రమాదాలకు గురి కాకుండా జాగ్రత్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ బి.కస్తూరి బాయ్, ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి జయరాజులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తదితరులున్నారు.



పెరుకలగడ్డ పాఠశాలలో ఏఐ పాఠాలు ప్రారంభం

నవతెలంగాణ-కోహెడ

మండలంలోని వింజపల్లి గ్రామ హామ్లెట్ పెరుకలగడ్డ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ ఆధారిత పాఠాలను బోధించేందుకు సోమవారం జిల్లా సెక్టోరియల్ అధికారి రామస్వామి కంప్యూటర్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు మరింత అభివృద్ధి చేయుటకు గాను ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థి వ్యక్తిగత అభ్యసన సామర్థ్యాలను పరీక్షించడం, లోపాలను సవరించడం, స్థాయిని నిర్ధారణ చేయడం జరుగుతుందన్నారు. అలాగే పాఠశాలకు కంప్యూటర్‌లు అందించిన మంజులరెడ్డి, నేదునూరి సదానందంను గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ మానిటరింగ్ అధికారి భాస్కర్, డీసీఈబీ వీరేశం, మండల విద్యాధికారి పద్మయ్య, హెచ్ఎం రవివర్మ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



ఏఐలో ప్రతిభ కనబరిచి గూగుల్‌లో స్థానం

నవతెలంగాణ-కోహెడ



మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు ఎండీ అబ్దుల్ లతీఫ్ కూతురు తన్వీర్ సుల్తానా అర్టిఫిషియల్ ఇంటలిజెన్సీలో ప్రతిభ కనబరిచి గూగూల్‌లో తన స్థానాన్ని ఏర్పాటుచేసుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అమెరికాలోని మిస్సోరి విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో పీహెచ్‌డీ చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా కృత్రిమ మేధ, మిషన్ లెర్నింగ్ ఇన్ కంప్యూటర్ నెట్వర్క్‌లలో రిసెర్చ్ చేసి ప్రచూరించినట్లు తెలిపారు. అలాగే 10 ఐ త్రిపుల్ ఈ ఇంటర్నెషనల్ కాన్ఫరెన్స్‌లో వాషిగ్టంన్‌లో వివిధ దేశాల నిపుణులు చర్చించి దీని ప్రాముఖ్యతను గుర్తించి గూగుల్‌లో స్థానం కల్పించినట్లు తెలిపారు. అలాగే రాసిన పుస్తకం అమెజాన్‌లో కూడ స్థానం పొందినట్లు తెలిపారు. గూగుల్‌లో 10 ఐఈఈఈ అని సెర్చ్ చెస్తే సమాచారం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన తన్వీర్ సుల్తానా మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని పలువురు అభినందించారు.

పలు వేడుకల్లో పాల్గొన్న వంగ



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

మండల పరిధిలోని రాఘవాపూర్ (ఇంద్రగూడెం) గ్రామంలో కురుమల ఆరాధ్య దైవమైన బీరప్ప కామరతి కళ్యాణ వేడుకలో వంగ రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కళ్యాణంను నిర్వహించిన కురుమ సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బీరప్ప దేవుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి మీ పాడి పంటలు మీ జీవనాధారమైన గొర్ల మందని చల్లగా



చూడాలని కోరినట్టు తెలిపారు. అనంతరం ఆయనకు కురుమ సంఘ సభ్యులు సన్మానం చేశారు

చిన్నగుండవెల్లి గ్రామంలో యాదవుల ఆరాధ్య దైవమైన చౌడాలమ్మ ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో వంగ రాజేశ్వర్ రెడ్డి సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తల్లి దీవెనలతో ప్రజలందరి కష్టసుఖాలు తొలగిపోయి సంతోషంగా ఉండాలని కోరారు. అనంతరం ఆయనకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ యాదవ్, మల్లయ్య యాదవ్, నరేష్ యాదవ్, హరీష్ యాదవ్, శ్రీనివాస్, వంశీ తదితరులు పాల్గొన్నారు .



దేవాలయాల నిర్మాణానికి వంగ ఆర్థిక సాయం

దేవాలయాల నిర్మాణానికి గుడి అభివృద్ధికి రూ.75 వేలు ఆర్థిక సాయం అందించినట్లు ప్రముఖ వ్యాపార వేత వంగ రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. సోమవారం సిద్దిపేటరూరల్ మండలం పరిధిలోని పెద్దలింగారెడ్డిపల్లి గ్రామంలో మహంకాళి అమ్మవారి దేవాలయం నిర్మాణానికి రూ.50 వేలు విరాళం, వెంకటాపూర్ గ్రామంలో బీరప్ప కామరాతి దేవాలయ నిర్మాణం కొరకు రూ.25 వేలు విరాళం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్ర రెడ్డి, బాపురెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, శ్రావణ్ రెడ్డి, బట్ట తిరుపతి, కోటగిరి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.